ప్రజాశక్తి

బుధవారం 27 నవంబర్ 2024 8 పేజీలు





గుంటూరు పల్నాడు



గుంటూరులో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు, నాయకులు

జిల్లా కేంద్రాల్లో కార్మిక, కర్షక గళం

- రైతులకు హామీలను విస్మరించి కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మోడీ
- రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి
- కార్మిక, రైతు సంఘాల సభల్లో నాయకులు
- గుంటూరు, నరసరావుపేటలో భారీ ప్రదర్శనలు



గుంటూరులో రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే చర్యలు మానుకోవాలని రైతు, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల దేశ వ్యాప్త పిలుపులో భాగంగా గుంటూరు, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. గుంటూరులో బ్రహ్మానందరెడ్డి స్టేడియం నుండి మార్కెట్ సెంటర్ వరకూ వివిధ సంఘల నాయకులు, కార్మికులు, రైతులు వందల మంది జెండాలు చేతబూని ప్రదర్శనలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.నళినీకాంత్ మద్దతుగా ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మార్కెట్ సెంటర్‌లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎ.అరుణ్, ఎపి రైతు సంఘం నాయకులు పచ్చల శివాజీ అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. సభ ప్రారంభంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాయకులు, హాజరైన వారితో రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేయించారు. నరసరావుపేట గాంధీ పార్క్ వద్ద నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ కార్యాలయ కార్యనిర్వాహక అధికారికి వినతిపత్రం అందజేశారు. గుంటూరులో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఢిల్లీలో రైతుల చారిత్రాత్మక పోరాటం వల్ల కేంద్రం దిగి వచ్చి వ్యవసాయ చట్టాలు రద్దు చేసిందన్నారు. ఆ సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీల అమలను విస్మరించిందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్‌లు తెచ్చిందన్నారు. లాభాల్లో నడుస్తున్న విశాఖ ఉక్కు, ఎల్ఐసి వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయాలని చూస్తోందన్నారు. రైతు సంఘం రాష్ట్ర

▶ 2లో



పల్నాడులో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు, నాయకులు

సౌత్-వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం - 2 లో

రైతుల గుండెల్లో తుపాను

కోతకు సిద్ధంగా ఉన్న వరి - పూత దశలో మిర్చి- పత్తికి పొంచి ఉన్న నష్టం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



దుగ్గిరాల ప్రాంతంలో యంత్రాలతో వరికోతలు

బంగాళాఖాతంలోని ఏర్పడిన వాయుగుండం తుపానుగా మారుతోంది. బుధవారం సాయంత్రం నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లాలో వర్షాలు ప్రారంభం అవుతాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. డెల్టాలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఖరీఫ్‌లో సాగు చేసిన వరి ఇప్పటికే కొంత మంది కోతలు కోస్తుండగా మరికొంత మంది వచ్చే వారంలో కోతలకు సిద్ధం అవుతున్నారు. ఈ దశలోతుపాను వచ్చి భారీ వర్షాలు కురిస్తే పైరు నీట మునిగి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

డెల్టా ప్రాంతంలో ఈ ఏడాది 1.48 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. ఎక్కువ మంది వెదపద్ధతిలో సాగు చేశారు. జులైలో సాగు చేసిన ప్రాంతాల్లో వరి పైరు కోతలకు సిద్ధమైంది. పంట చేతికి వచ్చే సమయంలో తుపాను సంభవించడం వల్ల తీరని నష్టం ఉంటుందని అంచనా వేస్తున్నారు. దుగ్గిరాల, కొల్లిపర ప్రాంతాల్లోని కొన్ని గ్రామాల్లో వరి కోసి కుప్పలు వేసి పొలాల్లో ఉన్నాయి. ఇప్పుడు వర్షం వస్తే వరి పనలు తడిసి మొలకొచ్చి ధాన్యం నాణ్యత తగ్గి అపారనష్టం వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు యంత్రాలతో నూర్పిడి చేయిస్తే తేమ శాతం 23 వరకు ఉంటోంది. దీంతో వెంటనే ధాన్యం అమ్ముకోలేక ఆరబెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నాలుగు రోజులు ఆరబెడితే గానీ మిల్లర్లు కొనని పరిస్థితి నెలకొంది. గరిష్ఠంగా 17 శాతం మించి తేమ ఉంటే మిల్లర్లు కొనుగోలు చేయడం లేదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో యంత్రాలతో కోయిస్తే ఒక ఇబ్బంది, కూలీలతో కోసి కుప్పలు వేస్తే మరో ఇబ్బంది వస్తుందని రైతులు వాపోతున్నారు.

పల్నాడు జిల్లాలో దాదాపు లక్ష ఎకరాల్లో

▶ 2లో

నిధులివ్వాలని లోకేష్‌ను కోరిన పుల్లారావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కొండవీడుకోటను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించాలని మంత్రి నారా లోకేష్‌ను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. ఈ మేరకు ఉండవల్లిలో నారా లోకేష్‌ను పుల్లారావు మంగళశారం కలిశారు. చిలకలూరిపేట నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. కొండవీడు కోటను జాతీయ రహదారికి కలిపే ప్రత్యేక బైపాస్‌ను నిర్మించాలని, నియోజకవర్గంలో పలు పాఠశాలలకు నూతన భవనాలు, తరగతి గదులు, ప్రహరీ నిర్మాణం, ముస్లిమ్ మైనారిటీ బాలికల వసతి గృహ నిర్మాణంతోపాటు ఎత్తిపోతల పథకాలు, పట్టణ ప్రజల దాహార్తిని తీర్చే అమృత్ పథకానికి నిధులు కేటాయించాలని కోరారు.



వరిలో అగ్గి తెగులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం పాలపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వరి పొలాలను మండల వ్యవసాయ శాఖ అధికారి వి.నరేంద్రబాబు పరిశీలించి అగ్గి తెగులు ఉన్నట్లు గుర్తించారు. వరి ఆకుల మీద వెన్ను మెడ భాగాలు, ఆకులపై దారపు కండే ఆకారం గల మచ్చలను అగ్గి తెగులు లక్షణాలన్నారు. గోధుమ రంగులో, మచ్చల మధ్యలో బూడిద రంగు ఏర్పడి కణుపులు నల్లగా మారి కణుపు వద్ద మొక్క విరిగి పడిపోతుందని చెప్పారు. వరి వెన్ను పైకి వచ్చినప్పుడు తెగులు సోకిన వెన్ను మెడ దగ్గర నల్లటి మచ్చలు ఏర్పడి వెన్ను విరిగి వేలడుతూ కన్పిస్తుందన్నారు. ఈ తెగులు కనిపించిన వెంటనే ఒక దఫా 15 రోజుల తరువాత రెండవ దఫా ట్రైసైక్లోజోల్ 0.6 గ్రాములు లేదా కార్బండిజం 1గ్రాము లేదా 1 మిల్లీ లీటర్ల ఎడిఫెన్ఫాస్‌ను ఒక లీటరు నీటికి చొప్పున ఎకరాకు 150 నుండి 200 లీటర్ల మందు ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పులిమి రామిరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.బోస్ పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు పెన్నిధిగా మారిందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేటలోని టిడిపి కార్యాలయంలో పలువురికి సిఎం సహాయ నిధి చెక్కులను ఆయన మంగళవారం అందజేశారు.

రైతుల గుండెల్లో తుపాను

(మొదటి పేజీ తరువాయి)

వరి సాగు చేశారు. పల్నాడు జిల్లాలో ప్రస్తుతం పొట్టదశలో ఉంది. భారీ వర్షం కురిసి ముంపు సమస్య ఏర్పడితే పైరుకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఇప్పటికిప్పుడు తుపాను సంభవిస్తే తీయడానికి సిద్ధంగా ఉన్న పత్తి నేలరాలే ప్రమాదం ఉంది. గుంటూరు జిల్లాలో 53 వేల ఎకరాల్లో పత్తి సాగు చేయగా పల్నాడు జిల్లాలో 1.65 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. పత్తిపై ఉన్న పూత, పిందే కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. మిర్చి పైరు ఇప్పటికే పూతదశలో ఉంది. పల్లపు ప్రాంతాల్లో ముంపు సమస్య ఏర్పడితే పైర్లు ఉరకెత్తే ప్రమాదం ఉంది. రెండు జిల్లాల పరిధిలో దాదాపు 1.20 లక్షల ఎకరాల్లో మిర్చి సాగైంది. మిర్చి పైరు చాలా ప్రాంతాల్లో పూతదశలో ఉండటం వల్ల భారీ వర్షం కురిస్తే నష్టం కొంత వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఆగస్టు 31న కురిసిన దాదాపు 43 వేల ఎకరాల్లో అతి భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. మళ్లీ పంటలు చేతికి వచ్చే సమయంలో తుపాను రావడం అటు అధికారులలో ఇటు రైతుల్లో ఆందోళన కలిగిస్తోంది. తుపాను ప్రభావంతో జిల్లాలో చలిగాలులు మరింత పెరిగాయి.

సౌత్-వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

క్రీడల్లో పోటీతత్వం కంటే క్రీడా స్ఫూర్తి ఎంతో గొప్పదని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వీసీ కె.గంగాధరరావు అన్నారు. వర్సిటీలోని వ్యాయామ విద్యా విభాగం ఆధ్వర్యంలో సౌత్- వెస్ట్ జోన్ మహిళల వెయిట్ లిఫ్టింగ్ పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ క్రీడాకారులు దేశానికి పట్టుగొమ్మలన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్రీడలకున్న ప్రాధాన్యత మరే రంగంలో కూడా ఉండదన్నారు. క్రీడాకారులు తమ అభివృద్ధితోపాటు దేశ భవిష్యత్‌నూ దృష్టిలో పెట్టుకుని రాణించాలని చెప్పారు. నిరంతర శ్రమ విజేతలుగా నిలుపుతుందని చెప్పారు. అనంతరం రెక్టార్ కె.రత్నషీలామణి, రిజిస్ట్రార్ జి.సింహాచలం, క్రీడల నిర్వాహక కార్యదర్శి ప్రొఫెసర్ పిపిఎస్ పాల్ కుమార్ మాట్లాడారు. ఈ సందర్భంగా తొలిరోజు పోటీల్లో విజేతలకు పతకాలు అందజేశారు. ఆలిండియా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బడేటి వెంకటరామయ్య టెక్నికల్ కమిటీకి చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ పి.జాన్సన్, అధ్యాపకులు డాక్టర్ యిన్నయ్య, డాక్టర్ రామ్మోహన్‌రావు, డాక్టర్ డి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

తొలిరోజు పోటీల్లో విజేతలు

45 కేజీల విభాగంలో శివాజీ యూనివర్సిటీ (కొల్హాపూర్) క్రీడాకారిణి సర్గార్ కాజోల్ మహదేవ్ బంగారు పథకాన్ని సాధించారు. మంగళూరు యూనివర్సిటీకి చెందిన స్పందన వెండి పథకాన్ని పొందారు. యోగివేమన యూనివర్సిటీకి చెందిన ఆర్.గోగోయి మూడో స్థానంలో నిలిచి కాంస్య పథకం సాధించారు. 49 కేజీల విభాగంలో ముంబై యూనివర్సిటీ కి చెందిన సౌమ్య దాల్వి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. గుజరాత్‌లోని జైన్ యూనివర్సిటీ క్రీడాకారిణి తోక్చోం సంజు దేవి వెండి పథకాన్ని, కేరళా లోని యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ క్రీడాకారిణి ఎన్.అను కాంస్య పథకం పొందారు. 55 కేజీల విభాగంలో శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ క్రీడాకారిణి దూబా హేమశ్రీ బంగారు పథకాన్ని పొందగా గుజరాత్ లోని మార్వాడి యూనివర్సిటీ క్రీడాకారిని శర్మ విద్య రెండవ స్థానంలో నిలిచి వెండి పథకాన్ని సాధించారు. శివాజీ యూనివర్సిటీకి చెందిన కమలాకర్ నికిత సునీల్ మూడో స్థానంలో నిలిచి కాంస్య పథకం పొందారు.



తొలిరోజు పోటీల్లో విజేతలకు బహుమతులు అందిస్తున్న వీసీ తదితరులు

జిల్లా కేంద్రాల్లో కార్మిక, కర్షక గళం



గుంటూరు, నరసరావుపేట సభల్లో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి, వి.కృష్ణయ్య

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణలపై రైతులతో చర్చించకుండా చేయబోమని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. రైతులకు న్యాయం జరగాలంటే మద్దతు ధరల చట్టం తేవాలని, కేరళ తరహాలో రైతులకు, వ్యవసాయ కార్మికులకు శాశ్వత రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని అన్నారు. రాజ్యాంగం పట్ల, కార్మికులు, రైతులు పట్ల చిత్తశుద్ధి, గౌరవం లేని పాలకులు దేశాన్ని పాలిస్తున్నారని విమర్శించారు. పాలకుల విధానాల ఫలితంగా ఇప్పటి దాకా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, ఇటీవల వ్యవసాయ కార్మికులు కూడా ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా స్వామినాధన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తామని ఇంత వరకూ అమలు చేయలేదన్నారు. మరోవైపు లేబర్ కోడ్‌లు తెచ్చి, పారిశ్రామిక రంగంలో కార్మికుల్ని కట్టు బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. రైల్వేలు, బాంకులు, ఎల్‌ఐసి,పోర్టులు, విమానయానం దేశ సంపద మొత్తం అంబానీ, అదానికి దోచి పెడుతున్నారని విమర్శించారు. రూ.1700 కోట్లు లంచం ఇచ్చి చేసుకున్న విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేసి, ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గించాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి రాష్ట్ర నాయకులు వి.రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగాన్ని కాలరాస్తూ కార్మిక, కర్షక హక్కులను తుంగలో తొక్కి నియంతృత్వంగా పాలిస్తుందన్నారు. కార్పొరేట్లకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తూ, కార్మికులకు మాత్రం కనీస వేతనాలు అమలు చేయట్లేదన్నారు. రాబోయే కాలంలో కార్మికులు, రైతులు మోడీ ప్రభుత్వ విధానాలపై పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. నరసరావుపేటలో నిర్వహించిన సభకు రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి యు.రాము అధ్యక్షత వహించారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ రైతులు, కౌలు రైతులు ప్రభుత్వాలను శాసించే స్థాయిలో ఉన్నారని, ప్రభుత్వాలు ఒళ్లు దగ్గర పెట్టుకొని పని చేయాల్సిన అవసరముందని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శివనాగరాణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు పెట్టుబడి సాయం రూ.20 వేలు ఇంకా ఇవ్వకపోవడం మోసం చేయడమేనన్నారు. పల్నాడు జిల్లాను సస్యశ్యామలం చేసే వరికపూడిశెల ప్రాజెక్టు దశాబ్దాల కలగా మిగిలిందని, ప్రభుత్వంపై ప్రజాప్రతినిధులు ఒత్తిడి చేసి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలన్నారు. 10 లక్షల ఎకరాలకు సాగునీరు, అనేక గ్రామాలకు తాగునీరు అందించే కష్ణా, గోదావరి, పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని, నాగార్జున సాగర్ కుడికాల్వకు మరమ్మతులు చేసి చివరి భూములకు నిరందించాలని డిమాండ్ చేశారు. గుంటూరు సభలో వివిధ సంఘాల నాయకులు యు.నాగేశ్వరరావు, పి.కోటేశ్వరరావు, వై.నేతాజి, ఎం.హనుమంతరావు, జె.శివశంకర్, బి.శ్రీనివాసరావు, ఇ.అప్పారావు, కోటయ్య, అవాజ్, ఎస్‌ఎఫ్‌ఐ, ఎఐఎస్‌ఎఫ్, అంగన్‌వాడీ, ప్రజానాట్యమండలి, మెడికల్ రిప్స్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. నరసరావుపేట సభలో గద్దె చలమయ్య, కె.హనుమంతరెడ్డి, గుంటూరు విజయకుమార్, ఎస్.ఆంజనేయులు నాయక్, ఏపూరి గోపాలరావు, జి.బాలకృష్ణ, కె.రామారావు, జి.మల్లీశ్వరి, డి.శివకుమారి, జి.రవిబాబు, వై.రాధాకృష్ణ, సిలార్ మసూద్, ఎ.మారుతి వరప్రసాద్, కె.రాంబాబు, వి.వెంకట్, రెడ్ బాష, టి.ఆంజనేయులు, ఎన్.రాంబాబు, పి.శ్రీను, ఎన్.రామారావు, ఎన్.కృష్ణ పాల్గొన్నారు.



నరసరావుపేటలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే అధికంగా లైంగిక దాడులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

మహిళలపై హింస, లైంగిక దాడులకు పాల్పడిన వారికి వెంటనే శిక్షలు పడేటట్లు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రజని డిమాండ్ చేశారు. హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఐద్వా, భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో సోమవారం రాత్రి పట్టణంలోని ఫణిదం చేనేత సొసైటీ వద్ద, బీసీ బాలికల కాలేజీ హాస్టల్‌లో వేర్వేరుగా సదస్సులు నిర్వహించారు. బాలికల హాస్టల్ వద్ద సదస్సులో రజిని మాట్లాడుతూ మహిళలు, పిల్లలపై హత్యాచారాలు, హత్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఉన్న చట్టాలను కాగితాలకే పరిమితం చేస్తూ నేరస్తులకు సరైన శిక్షలు విధించడం లేదని అన్నారు. నేరస్తులు పాలక పార్టీలకు చెందినవారు వారైతే వారికి రక్షణ కూడా కల్పిస్తున్నారని విమర్శించారు. బిజెపి పాలిత ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో మహిళలపై అధికంగా దాడులు జరుగుతున్నాయని తెలిపారు. లైంగిక దాడులు చేయడమే కాకుండా వాటిని ఫోన్‌లో చిత్రీకరించి బాధితులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, ఈ హింసను అరికట్టాలంటే దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు డి.అమూల్య మాట్లాడుతూ భేటీ భచావో అనే నినాదాన్ని అపహాస్యం చేసేలా మహిళలు, బాలికలమీద హత్యలు వేగంగా పెరుగుతున్నాయాని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై హింస చేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ చేయాలని, లైంగిక వేదింపులను అరికట్టేందుకు కమిషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. సైబర్ వేధిం పులు, ఆన్లైన్ వేధింపులపై అవగాహన కల్పించాలని, కాలేజీల దగ్గర, కూడళ్లలో పోలీసు నిఘా పెంచాలని డిమాండ్ చేశారు. బాధిత మహిళలకు పునారావాసం, మానసిక ఆలంబన కల్గించే విధంగా సఖి టీములను బలపర్చాలని అన్నారు. స్త్రీ, పురుషుల మధ్య సమానత్వ భావన కలిగేలా సిలబస్ రూపొందించి బోధించాలని సూచించారు. ఫణిదం చేనేత సొసైటీ వద్ద సదస్సులో ఐద్వా పట్టణ కార్యదర్శి జి.ఉమశ్రీ మాట్లాడుతూ వైజాగ్‌లో లా విద్యార్థినిపై అత్యాచారం చేసిన సహ విద్యార్థులను కఠినంగా శిక్షించాలని, ఆ విద్యార్థినికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విచారణ పేరుతో జాప్యం జరుగుతుందని, పోలీసులు కూడా ఇదంతా మనకెందుకు అని రాజీలకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఐద్వా పట్టణ ఉపాధ్యక్షులు డి.విమల మాట్లాడుతూ మహిళలపై హింసకు వ్యతిరేకంగా, హక్కుల కోసం జరిగే ఉద్యమాల్లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో జి.హనుమాయమ్మ, కె.రమాదేవి, రమా పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న జెసి

ధాన్యం కొనుగోలును పరిశీలించిన జెసి

ప్రజాశక్తి - పెదనందిపాడు

కాకుమాను మండలం చినలింగాయపాలెం రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ్ మంగళవారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు గురించి రైతులతో మాట్లాడారు. సాగు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులందరూ ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు రేటుకు పంటను అమ్ముకోవాలని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో కాకుమాను మండల వ్యవసాయాధికారి కిరణ్మయి, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ సహాయకుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : పెదకాకాని మండలం ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ తమ సమస్యలపై మండల ఎంపిడిఒ ఆర్ శ్రీనివాసరావుకు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో మంజూరైన సిసి రోడ్లు, డ్రైన్స్ నిర్మాణ పనులపై పర్యవేక్షణ తమకే అప్పగించాలని వినతిలో పేర్కొన్నట్లు సిబ్బంది తెలిపారు. ఎం బుక్ రికార్డింగ్, వర్క్ క్వాలిటిలపై పూర్తి బాధ్యత తమపై ఉంటుందన్నారు. కానీ ఫీల్డ్ స్థాయిలో అధికారకంగా తమ విభాగాన్ని పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఇంజనీరింగ్ పనులను పర్యవేక్షించాల్సిన మాకు, నాన్ ఇంజనీరింగ్ పనులను మాపై రుద్దటం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ జిఓ ప్రకారం ఎంజిఎన్ఆర్ఈజిఎస్ వర్క్స్ క్వాలిటీలో తేడా వస్తే ఉద్యోగాలకు ఇబ్బందని చెప్పినా డిడిఓ లు వినట్లేదన్నారు. కాగా ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ అనేక డిపార్ట్మెంట్స్ కింద పనిచేస్తూ సరైన జాబ్ చార్ట్ లేక మల్టీపుల్ బాసిజంతో ఇబ్బంది పడుతున్నారని విన్నవించుకున్నారు. మాతృశాఖ అధికారులు ఆదేశాలను సైతం పక్కకు నెట్టాల్సిన స్థితిలో ఉన్నామని ఎంపీడీఓ కు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి జాన్ వెస్లి , మండల అసోసియేట్ ప్రెసిడెంట్ టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం సమర్పిస్తున్న ఇంజనీరింగ్ సహాయకులు

GENERAL NOTICE

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION) ::GUNTUR

S.O.P No. 85 / 2024

BETWEEN :

1)Damineni Indira Devi,W/o.Damineni Nageswara Rao(Late),2)Damineni Sri Pattabhi Raman, S/o. Damineni Nageswara Rao(Late),3)Dmineni Sampath Kumar, S/o.Damineni NageswaraRao(Late), 4) Damineni Vinay Kumar,S/o.Damineni Nageswara Rao(Late), All are R/o.C/o.B-39, 3rd Line, S.V.N Colony, Guntur ......Petitioners

And

Paushak Limited,1st Floor 1965, Alembric city, Alembric Road, Vadodara-390003,Gujarath-India. .....Respondent

నెంబరు O.P లోని పిటీషనర్లు, దామినేని నాగేశ్వరరావు గారు జీవించియున్న కాలంలో రెస్పాండెంటు వారి కంపెనీలో Folio No.NO4732 , Cert No.1864 , Start Dist. No.885703 , End Dist. No.885803 Shares: 100లు దరిమిలా వారి యొక్క డెత్ బెనిఫిట్స్, వగైరాలు పిటీషనర్లు పొందుటకై వారసత్వ సర్టిఫికెట్ కొరకు దాఖలుచేయగా శ్రీకోర్టువారు జనరల్ నోటీసు నిమిత్తము **ది:26-12-2024**కి వాయిదావేసినారు. కావున ఆ రోజున **ఉ.గం.10-30ని.**లకు ఆక్షేపణలు ఉన్నవారు పై కోర్టు వారి యెదుట హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకోనగలరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: **26-12-2024.**

బి.బి. లక్ష్మయ్య,

పిటీషనర్లు తరపు అడ్వకేట్, గుంటూరు, సెల్:9603316826

దావా సమన్లు

IN THE COURT OF THE II ADDL. CIVIL JUDGE(JUNIOR DIVISION) : GUNTUR

O.S. No. 577 / 2024

Between:

M/s. PEARL BEVERAGES LIMITED, NADIMPALEM UNIT represented by its Authorised Signatory Director [Principal Officer] Ramaraju Lakshmi Narasimha Rao, Son of Narasimha Murthy, working as the Director and Principal Officer of the plaintiff having its Business / Administrative Office, at Door No.4-19-109, 3/2, Vikas Nagar, Guntur and presently at Flat No. 101, 1 Floor, Sri Ganesh Nilayam, 1/2, Nava Bharat Nagar, Guntur 522 007. ...Plaintiff

And

M/s. Tulasi Sriram, Amaravathi, represented by its Proprietor Tulasi Sriram & Another. ...Defendants

To,

D-1: M/s. Tulasi Sriram, Amaravathi, represented by its Proprietor Tulasi Sriram, Son of Venkaiah, Business and having its office at Door No. 11B, Beside Sri Chaitanya Techno School, Museum Road, Amaravathi, Palnadu District 522 020

D-2: Tulasi Sriram, Son of Venkaiah, Business and resident of Door No.1-102A, Malladi Village, Amaravathi Mandal, Palnadu District 522020.

పైనెంబరు దావాలో ప్రతివాదులకి సమన్లు నిమిత్తం పేపరు పబ్లికేషన్ద్వారా తెలియజేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన ప్రతివాదులు **ది.10-12-2024**న **ఉ॥గం॥10-30ని॥**లకు పైకోర్టు వారి ఎదుట హాజరై తమకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడును.

అవుతు రమా దేవి, ఆరెగకూటి అశోక్ రెడ్డి

వాది తరపు అడ్వకేట్స్, 15/1 అరండల్‌పేట, గుంటూరు. సెల్: 9848197118

సిసిఐ మేనేజర్ అమర్నాథ్‌రెడ్డి బదిలీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు సిసిఐ ప్రాంతీయ మేనేజర్ అమర్నాథ్ రెడ్డిని కేంద్ర ప్రభుత్వం మంగళశారం బదిలీ చేసింది.రాష్ట్రంలో పత్తి కొనుగోలులో అలసత్వం వహించారని, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని వచ్చిన ఫిర్యాదులపై ఆయన్ను ప్రభుత్వం బదిలీ చేసినట్టు తెలిసింది. సిసిఐ నూతన మేనేజర్ గా రాజేందర్ షాను నియమించారు. ఆయన రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నట్టు తెలిసింది.

ప్రకటన బోర్డుల ఫీజులు సకాలంలో చెల్లించాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులో ప్రకటనల బోర్డులు, హోర్డింగుల నిర్వహకులు ఫీజుల బకాయిలు సకాలంలో చెల్లించాలని, బకా యిలు చెల్లించని బోర్డ్‌ల తొలగింపునకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం కమిషనర్ ఛాంబర్‌లో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్యాంటరీ బోర్డుల బకాయి రూ.45 లక్షల చెక్‌ను చైతన్య మీడియా సొల్యూషన్స్ మేనేజర్ సయ్యద్ బాబు కమిషనర్‌కు అందించారు. చైతన్య మీడియా సొల్యూ షన్స్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే రూ.50 లక్షలు చెల్లించారని, ప్రస్తుతం బ్యాలెన్స్ ఉన్న రూ.45 లక్షల చెక్‌ని మంగళవారం అందించారని కమిషనర్ తెలిపారు.

ఆర్‌వి దత్తు విగ్రహానికి టిడిపి ఘన నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి

పీసీసీ మాజీ సభ్యులు రంగిశెట్టి విజయదత్తు మంగళగిరి నియోజకవర్గంలో స్నేహపూర్వక రాజకీయాలతో తనకంటూ ఓ గుర్తింపును తెచ్చుకుని ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఏపీ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు అన్నారు. దత్తు 18వ వర్ధంతిని టీడీపీ నేత, మాజీ కౌన్సిలరు రంగిశెట్టి నరేంద్ర (బాబీ) ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంటీఎంసీ కార్యాలయం ఎదురుగా వున్న ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అబద్దయ్య, పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే దత్తు రాజకీయాలపై మక్కువ పెంచుకుని ప్రజా సమస్యలపై గళమెత్తారని చెప్పారు. అప్పట్లోనే యువతను కూడ గట్టి జైఆంధ్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా పనిచేసి మంగళగిరిలో జరిగిన మునిసిపల్, మండల పరిషత్, అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపోటములను ప్రభావితం చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సుఖమంచి గిరి, తాడిగిరి సుధీర్, సైనాథం శ్రీను, కొత్తపేట యువత రంగిశెట్టి శ్రావణ్, కల్యాణ్, బాణాల సాయి, వంశీకష్ణ, దుర్గ, సదా, సతీశ తదితరులు పాల్గొన్నారు.



ఆర్ వి దత్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నాయకులు

బహిరంగ ప్రకటన

కాకుమాను రమేష్ తండ్రి పుల్లారావు అను నేను తెలియజేయునదేమనగా నాకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 471/2023 దానికి సంబంధించిన లింకు డాక్యుమెంటు 1222/2001 రెండు ఒరిజినల్ డాక్యుమెంట్లను మా ఇంటి వద్ద నుంచి మోటార్ సైకిల్‌పై నరసరావుపేట సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్దకు వెళ్ళి చూసుకొనగా లేవు. మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినవి. ఈ డాక్యుమెంట్లు నేను ఎక్కడ హామీగా గాని, తనఖాపెట్టడం గాని, బ్యాంకులోన్లు తీసుకోవడం గాని గతంలో జరిగి ఉండలేదని తెలియజేయు చున్నాను. కావున ఈ డాక్యుమెంట్లు దొరికిన వారు ఈ కింది అడ్రసుకు తీసుకొని వచ్చి ఇవ్వగలరు. లేదా నా సెల్ నెంబర్ **8328417171** కు ఫోన్ చేసి సమాచారం తెలపగలరు.

నా అడ్రస్

కాకుమాను రమేష్, తండ్రి పుల్లారావు,
డోర్ నెంబర్ 2-707, సాంబశివ నగర్,
చిలకలూరిపేట, పల్నాడు జిల్లా,
సెల్ నెంబర్ :8328417171

గుంటూరు నగరపాలక సంస్థ

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

ఇ.టి. నెం. 39/2024-25. **తేది : 25-11-2024**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను "ఇ" ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ విధానము ద్వారా టెండర్లను షార్ట్ టెండర్ పద్ధతిన రిజిష్టరు కాంట్రాక్టుదారుల నుండి టెండరు కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (procurement market place) వద్ద చూడవచ్చును.

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండరు : 39/2024-25

మొత్తం పనుల సంఖ్య	: 06
అంచనా మొత్తం	: 17,00,000/-
టెండరు బిడ్‌లు కనపడు తేది	: 26-11-2024 ఉదయం 10-30 గం.లకు
టెండరు బిడ్‌లు వేయుటకు ఆఖరుతేది	: 29-11-2024 సాయంత్రం 3-00 గం.లకు
టెండరు బిడ్‌లను తెరచు తేది	: 29-11-2024 సాయంత్రం 3-15 గం.లకు

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
నగరపాలక సంస్థ, గుంటూరు.

ఆత్మహత్య చేసుకుంటానని సెల్ఫీ వీడియో

ప్రజాశక్తి - విజయపురిసౌత్

పై అధికారి టార్చర్ చేస్తున్నాడంటూ గ్రామ సర్వేయర్ తీసుకొన్ని సూసైడ్ వీడియో కలకలం రేపింది. మాచర్ల మండలంలోని తాళ్ళపల్లి గ్రామ సర్వేయర్ ఏసురాజు నాగార్జునసాగర్ కుడి కాలువ వద్ద తీసుకున్న సూసైడ్ వీడియో తీసుకున్నాడు. తాళ్లపల్లి పంచాయతీ సెక్రటరీ ఆవుల వెంకట్రామయ్య తాను ఎస్సీని కాకపోయినా ఏసు రాజు పేరు ఉండటంతో కులంపేరుతో దూషిస్తున్నాడని, దురుసుగా మాట్లాడుతూ ఇబ్బందులు పెడుతున్నాడని వీడియోలో తెలిపాడు. అతని టార్చర్ భరించలేక చనిపోతున్నానని తెలిపారు. అయితే ఏసు రాజు ఆత్మహత్య చేసుకోలేదు. ఏసురాజు, వెంకట్రామయ్య ఇరువురు విజయపురిసౌత్ పోలీస్ స్టేషన్‌లో హాజరైనట్లు తెలిసింది.

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

తెనాలి రోడ్డు, అక్షయపాత్ర వద్ద రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణంచెందిన సంఘటన మంగళవారం జరిగింది. మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ వెంకట్ కథనం ప్రకారం దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామానికి చెందిన షేక్ నాగుల్ మీరా (50) మంగళగిరిలో సెంట్రింగ్ పని చేసుకుని తిరిగి ఇంటికి చేరుకునే సమయంలో అక్షయపాత్ర ఎదురుగా లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంగళగిరి ఎయిమ్స్‌కి తరలించారు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అటవీ ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు

ప్రజాశక్తి-ఈపూరు : ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఇనిమెళ్ళ గ్రామ సమీపంలోని సారాయి ప్రభావిత అటవీ ప్రాంతాలలో ఈపూరు, వినుకొండ ఎక్సైజ్ పోలీసులు ముమ్మర తనిఖీలను మండగళవారం చేపట్టారు. ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సారాయి తయారు, రవాణా చేయటం, విక్రయించడం చట్టరీత్యా నేరమని అలాంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. తనిఖీలలో వినుకొండ ఎక్సైజ్ ఎస్సై వినీల, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, కానిస్టేబుళ్లు సురేష్, మోహన్ రావు, మస్తాన్ వలి పాల్గొన్నారు.

రెండు దుకాణాల్లో చోరీ

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలో ప్రధాన రహదారిలోని రెండు దుకాణాలలో గుర్తు తెలియని దుండగులు సోమవారం రాత్రి చోరీ చేశారు. మహాలక్ష్మి పెయింట్స్ అండ్ హార్డ్వేర్ దుకాణం వెనుక ఉన్న షట్టర్ తాళాలు పగలగొట్టి గడ్డపారతో షట్టర్‌ను పైకి లేపి లోపలికి చొరబడి రూ .1.20 లక్షలు నగదుతో పాటు సీసీ కెమెరాల హార్డ్ డిస్క్‌లను చోరీ చేశారు. అలాగే హెచ్‌పి పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న పరిమళ ఫర్టిలైజర్స్ దుకాణం షట్టర్ తాళాలు పగలగొట్టి గడ్డపార సాయంతో షట్టర్ ను పైకి లేపి లోపలికి చొరబడి దుకాణంలోని రూ .20 వేల నగదుతో పాటు సీసీ కెమెరాల హార్డ్ డిస్క్ లను చోరీ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు చోరీ జరిగిన ప్రాంతాలను పరిశీలించారు. పరిమళ ఫెర్టిలైజర్స్‌కు ఎదురుగా ఉన్న హీరో షోరూం వద్ద ఉన్న సీసీ కెమెరాలలో ఆగంతకులు సంచరించిన, వినియోగించిన ద్విచక్ర వాహనం దశ్యాలు నమోదయ్యాయి. అయితే ప్రధాన రహదారిపై జరిగిన వరుస చోరీలతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పోలీస్ గస్తీ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

మహారాజశ్రీ సత్తెనపల్లి సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టులో

హెచ్.ఎం.ఓ.పి. నెం. 59/2024

బిట్వీన్ :

నిడమానూరి పుష్ప అలేఖ్య .... పిటీషనరు

మరియు

నిడమానూరి శివప్రసాదు ... రెస్పాండెంట్

పై నెంబరు పిటీషన్‌లో పై తెలిపిన కోర్టువారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా తప్పించుకొను చున్నారు. కావున శ్రీ కోర్టువారు మీకు పై తెలిపిన కేసులో మీ నోటీసు కోసం పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలసినదిగా ఆర్డరు వేస్తూ కేసును ది. 03-12-2024కి వాయిదా వేసివున్నారు. కావున మీరు ది. 03-12-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేక మీ తరఫు న్యాయవాదిని నియమించుకొని మీ యొక్క అభ్యంతరాలను శ్రీ కోర్టువారి యెదుట దాఖలు చేయవలెను. లేనిచో పై తెలిపిన కేసును మీ పరోక్షమందు విచారించబడునని తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డరుతో)

వాయిదా తేది : 03-12-2024

సిహెచ్.చిన్నపరెడ్డి,
పిటీషనరు తరపు న్యాయవాది,
సెల్ : 94402 13554.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టునందు నరసరావుపేట

O.S.No. 423/2023

కొమ్మసాని వరలక్ష్మి - వాది

మరియు

ఏరువ రామంజనేయరెడ్డి - ప్రతివాది

To

ఏరువ రామాంజనేయరెడ్డి s/o పిచ్చిరెడ్డి వయస్సు 68 సం॥ డోర్ నెం. 6-01-280, మెయిన్ రోడ్, శివుని బొమ్మ దగ్గర, నరసరావుపేట టౌన్-పల్నాడు జిల్లా.

మీకు పైదావాలో శ్రీకోర్టువారు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీకోర్టువారు ది.16/12/2024 మీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా తేదీన ఉదయం 10.30 లకు మీరు గాని మీ తరపున అడ్వకేట్ ద్వారా కాని శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీపరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం

వాయిదా 16-12-2024 **ఇట్లు**

ఎన్.వి. రమణారెడ్డి,
అడ్వకేట్ నరసరావుపేట.
సెల్.నెం:9908670264

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టునందు నరసరావుపేట

O.S.No. 424/2023

మాదూరి చిన కాశిరెడ్డి - వాది

మరియు

ఏరువ రామంజనేయరెడ్డి - ప్రతివాది

To

ఏరువ రామాంజనేయరెడ్డి s/o పిచ్చిరెడ్డి వయస్సు 68 సం॥ డోర్ నెం. 6-01-280, మెయిన్ రోడ్, శివుని బొమ్మ దగ్గర, నరసరావుపేట టౌన్-పల్నాడు జిల్లా.

మీకు పైదావాలో శ్రీకోర్టువారు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీకోర్టువారు ది.16/12/2024 మీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా తేదీన ఉదయం 10.30 లకు మీరు గాని మీ తరపున అడ్వకేట్ ద్వారా కాని శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీపరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం

వాయిదా 16-12-2024 **ఇట్లు**

ఎన్.వి. రమణారెడ్డి,
అడ్వకేట్ నరసరావుపేట.
సెల్.నెం:9908670264

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టునందు నరసరావుపేట

O.S.No. 425/2023

పొనుగోటి శిరీష - వాది

మరియు

ఏరువ రామంజనేయరెడ్డి - ప్రతివాది

To

ఏరువ రామాంజనేయరెడ్డి s/o పిచ్చిరెడ్డి వయస్సు 68 సం॥ డోర్ నెం. 6-01-280, మెయిన్ రోడ్, శివుని బొమ్మ దగ్గర, నరసరావుపేట టౌన్-పల్నాడు జిల్లా.

మీకు పైదావాలో శ్రీకోర్టువారు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీకోర్టువారు ది.16/12/2024 మీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా తేదీన ఉదయం 10.30 లకు మీరు గాని మీ తరపున అడ్వకేట్ ద్వారా కాని శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీపరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం

వాయిదా 16-12-2024 **ఇట్లు**

ఎన్.వి. రమణారెడ్డి,
అడ్వకేట్ నరసరావుపేట.
సెల్.నెం:9908670264

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టునందు నరసరావుపేట

O.S.No. 426/2023

కొమ్మసాని శ్రీనివాసరావు - వాది

మరియు

ఏరువ రామంజనేయరెడ్డి - ప్రతివాది

To


ఏరువ రామాంజనేయరెడ్డి s/o పిచ్చిరెడ్డి వయస్సు 68 సం॥ డోర్ నెం. 6-01-280, మెయిన్ రోడ్, శివుని బొమ్మ దగ్గర, నరసరావుపేట టౌన్-పల్నాడు జిల్లా.

మీకు పైదావాలో శ్రీకోర్టువారు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీకోర్టువారు ది.16/12/2024 మీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా తేదీన ఉదయం 10.30 లకు మీరు గాని మీ తరపున అడ్వకేట్ ద్వారా కాని శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీపరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం

వాయిదా 16-12-2024 **ఇట్లు**

ఎన్.వి. రమణారెడ్డి,
అడ్వకేట్ నరసరావుపేట.
సెల్.నెం:9908670264



ఎమ్మెల్యేకు 104 ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తమ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు 104 ఉద్యోగులు మంగళవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిర్వహించాలని, ఇందుకు రూ.50- 60 వేలకు మించి కాదని చెప్పారు. సకాలంలో వేతనాలు చెల్లించాలని, 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్, డిఇఒకు జీవో 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని, అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరిగి చెల్లించాలని కోరారు. ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని, యాజమాన్యం నుండి రావాల్సిన ఇతర బకాయిలు చెల్లించేలని కోరారు. కార్యక్రమంలో 104 ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.కోటిరెడ్డి, డిఇఒ మల్లికార్జునరావు, వీరాంజనేయులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ క్రాఫ్ట్ అండ్ కల్చరల్ సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మంజులారెడ్డి

ప్రజాశక్తి - రెంటచింతల



మంజులారెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

టిడిపి కార్యకర్తలు సైన్యం లాంటి వారని, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ఎదురొడ్డి పోరాడిన వీర వనిత చేరెడ్డి మంజులారెడ్డిని ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమించడం మాచర్లకు దక్కిన గౌరవమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం విజయవాడలోని శిల్పారామంలో హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా మంజులారెడ్డి ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. మంజులారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకముంచి బాధ్యతలు అప్పగించిన సీఎం చంద్రబాబు లక్ష్యసాధన కోసం పనిచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు సుమంత్‌రెడ్డి, అబ్బిరెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక గాంధీపేటలోని శ్రీ టెక్నో స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ నేరాల నియంత్రణ, డ్రగ్ మరియు మత్తు పదార్థాల నియంత్రణపై మంగళవారం అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణ సిఐ పి.రమేష్ పలు అంశాలపై వివరించారు. ఎస్.ఐ శివరామకృష్ణ, ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ర్యాలీలో విద్యార్థులు

రాజ్యాంగ పీఠిక పఠనం.. అంబేద్కర్‌కు నివాళి..



ప్రజాశక్తి - మాచర్ల

విద్యార్థులు తమ హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకోవాలని స్థానిక కోర్టు న్యాయమూర్తి ఎస్.శ్రీనివాసకళ్యాణ్ వివరించారు. మంగళవారం ఉదయం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజి ఆవరణలో రాజ్యాంగ దినోత్సవం, వరకట్న వ్యతిరేక దినోత్సవాలను పురస్కరించుకోని పలు చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రాథమిక హక్కులు, రాజ్యాంగం గురించి న్యామూర్తి శ్రీనివాసకళ్యాణ్ వివరించారు. ఎజిపి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాంగ సంస్థలు, వరకట్న వ్యతిరేక చట్టం, మహిళా చట్టాల గురించి వివరించారు. ఉచిత న్యాయ సహాయంపై న్యాయవాది జి.వరప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమానికి కాలేజి ప్రిన్సిపాల్ ఎస్.బాలయ్య అధ్యక్షత వహించగా న్యాయవాది అనిల్ సిబ్బంది పాల్గొన్నారు. నెహ్రూనగర్‌లోని వీరభద్రాపురం మండల పరిషత్ ప్రాథమికలో రాజ్యాంగ వజ్రోత్సవ వేడుకలు నిర్వహించగా ఎంఇఒ ఎ.సురేష్ మాట్లాడారు. రాజ్యాంగం కేవలం పరిపాలనకు సంబంధించిన నియమాలు, సూత్రాల సమూహారం మాత్రమే కాదని, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావాలు మూల స్తంభాలుగా కలిగి ఉన్నదని చెప్పారు. పేద, ధనిక అని తేడా లేకుండా ఓటు హక్కు, భావప్రకటన స్వేచ్ఛ రాజ్యాంగ చలవేనన్నారు. భారత రాజ్యాంగ రచనా సంఘం అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ గురించి, అనేకమంది అమరవీరుల త్యాగ ఫలాలను వివరించారు. హెచ్ఎం జి.కిరీటిరెడ్డి, ఉపాధ్యాయులు నాగమణి, నిర్మల, కేశవరెడ్డి, ఉష, కొండలు, కొర్లయ్య, లక్ష్మీ, ఏడుకొండలు, నాగరాజు పాల్గొన్నారు. దళిత బహుజన భీంసేన, డప్పు మరియు జానపద కళాకారుల ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పి.జార్జి, ఎ.ఆదాం, ఎం.కన్నయ్య పాల్గొన్నారు.



ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన పవిత్ర గ్రంథం మన రాజ్యాంగమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని రఘురామ్ నగర్ టిడిపి ప్రజావేదికలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత అందరిపైనా ఉందన్నారు. అనంతరం స్థానిక తాలూకా సెంటర్‌ని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేశారు. ఎం.వేదాద్రి, శేఖర్, జె.పాల్‌రాజ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలని మండల విద్యాశాఖాధికారి టి.సత్యనారాయణ అన్నారు. పెదకూరపాడు జెడ్‌పి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు భారత రాజ్యాంగం దాని ప్రాముఖ్యత, విశిష్టతను గురించి వివరించారు. రాజ్యాంగ విలువలపై హెచ్ఎం కె.వి రమణ మాట్లాడారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ గుంటూరు మరియు జన చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక అభినందన కళాశాలలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలేశారు. తహశీల్దార్ దానియేలు, ఎంఇఒ ప్రసాదరావు మాట్లాడారు. ఇఒపిఆర్డఇ శరత్, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, జన చైతన్య సమితి కార్యదర్శులు ఎ.స్టాలిన్‌బాబు, టి.సాంబశివరావు, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.



ప్రజాశక్తి - అమరావతి

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అన్నీ వర్గాల ప్రజల ప్రయోజనాలను కాపాడేది రాజ్యాంగమేనని, ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వాన్ని అందించేందుకు రాజ్యాంగం రూపొందించబడిందని ఎమ్మెల్యే చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి కమిషనర్ పి.శ్రీహరిబాబు పూలమాలలేసి నివాళులర్పించారు. అయితే నివాళు లర్పిస్తున్న సమయంలో మున్సిపల్ సిబ్బంది, ఉద్యోగులు చెప్పులు ధరించడం వివాదాస్పదమైంది. ఎన్ఆర్‌టి సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రజా సంఘాలు పూలమాలలు వేసి నివాళులర్పియి. బి.శ్రీను నాయక్, పి.శ్రీనివాసరావు, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక సురేష్ మాల్ రోడ్డు నుండి పల్నాడు రోడ్డు శివయ్య స్తూపం సెంటర్ మీదుగా పెట్రోల్ బంకు వద్ద ఉన్న గాంధీ విగ్రహం, నరసరావుపేట రోడ్డులోని అంబేద్కర్ విగ్రహ మీదుగా ర్యాలీ కొనసాగింది. గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలేశారు. అనంతరం సురేష్ మహల్ రోడ్డు కోర్టు వద్ద రాజ్యాంగ పీఠికను చదివారు. జుజ్జూరి ఐరామ్మూర్తి స్థానిక న్యాయవాదులు పీజే లూకా, సుధాకర్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు, నాయకులు వి.రమాచారి, రామయ్య, రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం వినుకొండ గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బాలికలు ఉన్నత పాఠశాల, గీతం బ్లూమ్స్ పాఠశాలల్లో సభలో నిర్వహించారు. జిల్లా అభివృద్ధి అధికారి మూల వెంకటరెడ్డి మాట్లాడారు. ఎంపిడిఒ పి.పుట్టారెడ్డి, ఏవో రవి, ఎంఆర్‌సి ప్రభాకర్‌రావు, వెంకటేశ్వరరావు, వర్మ, వెంకీ పాల్గొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు నాయకులు పూలమాలలు వేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన గురుకుల బాలుర పాఠశాల వద్ద కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడారు.

ప్రజాశక్తి - నూజెండ్ల

మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేవారు. ఎంపిపి ఎం.జయరాంరెడ్డి, ఎంపిడిఒ పి.ఉమాదేవి, కె.సుబ్బరామయ్య, నాగేంద్రం, ఉషారాణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడు, సొలస గ్రామాల్లోని మానస సరోవర్ చెరువుల వద్ద రాజ్యాంగ ఆమోద దినోత్సవం నిర్వహించారు. రాజ్యాంగ విశిష్టత పీఠిక గురించి విద్యార్థులకు వివరించి ప్రతిజ్ఞ చేశారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంపిడిఒ హేమలతదేవి, పంచాయతీ కార్యదర్శి శశికళ, వెలుగు ఎపిఎం రామారావు, టీఏ మాధవి, ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు ఎం.వీరారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి -రెంటచింతల

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎంపిడిఒ సరోజిని, ఎంఇఒ శివనాగేశ్వరరావు, ప్రిన్సిపల్ ఎస్.మోహన్ మాట్లాడారు. విద్యావేత్త ఎన్.శ్రీనివాసరావు, ఇఒపిఆర్‌డి శీనివాసరావు, ఏపీఓ జయచంద్ర పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దేశంలోని ప్రతి పౌరునికి భారత రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం, సోదరత్వం, న్యాయం వంటి మానవీయ విలువల్ని దేశానికి అందించిందని ఎన్‌బిటి అండ్ ఎన్‌విసి ప్రభుత్వ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుధాకర్ అన్నారు. కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచన ఒక అపూర్వ ఘట్టమన్నారు. కుల, మత, లింగ, ప్రాంత పరంగా కారణాలు చూపి ఏ వ్యక్తిపై వివక్ష చూపకూడదని, చట్టం ముందు అందరూ సమానమేననే రక్షణతో కూడిన హక్కులను భారత రాజ్యాంగం ప్రజలకు అందించిందని వివరించారు. తొలుత విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, రాజ్యాంగ గ్రంధానికి పూలమాలలు వేశారు. రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అధ్యాపకులు డాక్టర్ దీప, డాక్టర్ కెవిఎస్ కోటేశ్వరరావు, సిబ్బంది పి.సునీల్ వందన, ఖలీల్, శ్రీనివాస్, అరుణ పాల్గొన్నారు.

వరిలో మెడవిరుపు తెగులు



ప్రజాశక్తి-ఈపూరు : వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి తెగుళ్లను నివారించుకోవాలని మండల వ్యవసాయాధికారి రామినేడి రామారావు అన్నారు. మండలంలోని ఇనిమెళ్ల, భద్రుపాలెం గ్రామాల్లో వరి పొలాలను ఆయన మంగళవారం పరిశీలించారు. మెడ విరుపు తెగులును గుర్తించి నివారణా చర్యలపై వివరించారు. మైసిన్ 3 మిల్లీలీటర్లను లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేయాలన్నారు. రబీలో సాగు చేసే మొక్కజొన్న, శనగ, పొగాకు, మిరప పంటలు వేసిన రైతులు స్థానిక రైతుసేవ కేంద్రంలో పంట నమోదు చేయించుకోవాలని చెప్పారు. ప్రతిరైతు ఎకరానికి రూ.630లు చెల్లించి పంటల బీమా చేయించుకోవాలని కోరారు. పీఎం కిసాన్ ఈకేవైసీ పెండింగ్ ఉన్నవారు, ఆధార్ బ్యాంకు లింక్ లేని వారు పోస్టల్ ఖాతా తెరవాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు పి.ఏలియా, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వాడుకోవాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ శాఖ అధికారి పి.ప్రవీణ్ కోరారు. మండలంలోని లింగంగుంట్లలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం క్రింద రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విచక్షణా రహితంగా ఎరువులను వాడటం వలన భూసారం తగ్గటమే కాకుండా వాతావరణ కాలుష్యం పెరుగు తుందన్నారు. జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు వాడటం వలన భూసారాన్ని పెంచుకోవచ్చని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నారు. పత్తి పైరులో గులాబీ రంగు పురుగు యాజమాన్య పద్ధతులను వివరించారు. మండల వ్యవసాయాధికారి ఐ.శాంతి, గ్రామ ఉద్యాన సహాయకులు పి.శశికిరణ్ పాల్గొన్నారు.



ఆచార్య నాగార్జున వర్సిటీలో అంబేద్కర్ విగ్రహానికి నివాళి



తెనాలిలో స్టేషన్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ



వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్లో రాజ్యాంగ దినోత్సవం

సామాన్యులకు భారత రాజ్యాంగం అసమాన్య రక్షణ

ప్రజాశక్తి - ఏఎన్‌యు

భారత రాజ్యాంగం 75 ఏళ్లగా మనకి తోడునీడగా, సామాన్యులకి రక్షణగా ఉంటుందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. గంగాధర్ రావు అన్నారు. మంగళవారం వర్సిటీలోని ప్రొఫెసర్ బాల మోహన్ దాస్ సెమినార్ హాల్లో జరిగిన 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో గంగాధరరావు ప్రసంగించారు. పీజీ డిపార్ట్మెంట్ ఆఫ్ లిటిల్ స్టడీస్ అండ్ రీసెర్చ్, డాక్టర్ అంబేద్కర్ చైర్ లు సంయుక్త నిర్వహణలో జరిగిన ఈ రాజ్యాంగ దినోత్సవ వేడుకలకి న్యాయవిభాగాధిపతి ప్రొఫెసర్ ఎల్.జయశ్రీ అధ్యక్షత వహించారు. విసి గంగాధర రావు మాట్లాడుతూ రాజ్యాంగంలోని 356 అధికరణం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఎమర్జెన్సీ నెపంతో అప్పుడప్పుడు ప్రజలని ఇబ్బందులకు గురిచేసిందని అది తన చిన్ననాటి ఒక జ్ఞాపకమని చెప్పారు. కేవలం మన బలమైన రాజ్యాంగ వ్యవస్థ కారణంగానే నేటికీ ప్రపంచంలో భారతదేశం స్వేచ్ఛ సౌభాతృత్వాలతో వెలుగొందుతుందని చెప్పారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ లీగల్ స్టడీస్ బోర్డ్ ఆఫ్ చైర్మన్ ప్రొఫెసర్ ఎన్.రంగయ్య మాట్లాడుతూ మన రాజ్యాంగాన్ని సొంతంగా రూపొందించుకోవటానికి ఆనాడు గాంధీ, నెహ్రూ వంటి వారు అంబేద్కర్ వంటి విజ్ఞానవంతుణ్ణి మన రాజ్యాంగ పరిషత్‌లోకి తీసుకు వచ్చేందుకు చాలా శ్రమించాల్సి వచ్చిందని వివరించారు. ముందుగా వర్సిటీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభలో డాక్టర్ అంబేద్కర్ చైర్ కేంద్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే.అబ్రహం లింకన్ సభికులందరి చేత రాజ్యాంగ ప్రవేశ పీఠికతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం, రెక్టర్ కే .రత్న షీలామణి లా ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రొఫెసర్ ఎం. రంగయ్యను ప్రిన్సిపాల్ ఎం. సురేష్ కుమార్ ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

ప్రజాశక్తి - చేబ్రోలు : మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో అధ్యక్షతన జరిగిన సమావేశంలో తహసిల్దార్ కె శ్రీనివాస శర్మ మాట్లాడారు. సూర్యదేవర నరసయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ ర్యాలీ నిర్వహించారు. మండల పరిధిలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు.

ప్రజాశక్తి - మంగళగిరి

75వ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి కమిషనర్ అలీం బాషా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం భారత ప్రజలకు అందరి ప్రజలకు సమాన హక్కు కల్పించిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ కె .శకుంతల ,డిప్యూటీ కమీషనర్ శ్రీకాంత్ , వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర : భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం పురస్కరించుకొని కొల్లిపర మండలం లోని ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేశారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి, నలకపేట ఎంపీయుపి ఉర్దూ స్కూల్ ప్రధానోపాధ్యాయులు చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా నులకపేటలో జరిగిన కార్యక్రమానికి తెనాలి డిప్యూటీ విద్యాశాఖ అధికారి శాంతకుమారి ప్రతిజ్ఞ చేయించారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని గ్రామాల్లో రాజ్యాంగ ఆమోద దినోత్సవం దొండపాడు, తుళ్లూరు, రాయపూడి, మల్కాపురం తదితర గ్రామాల్లో నిర్వహించారు. దొండపాడులో వైసిపి నాయకులు నాయుడు నాగేశ్వరరావు, బత్తుల కిషోర్, మైనేని నాగమల్లేశ్వరరావు, కొప్పుల శేషగిరిరావు, తదితరులు బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తుళ్లూరు శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయాధికారి టి గిరిధర్ కుమార్, రాయపూడి ప్రాథమిక పాఠశాల (మెయిన్)లో హెచ్ ఎం ప్రసాద్,టీచర్ సుజాత కుమారి, మల్కాపురం పంచాయతీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ గోచిపాత కుటుంబరావు, దళిత చైతన్య వేదిక నాయకు రాలు కూచిపూడి మరియమ్మ ప్రతిజ్ఞ చేయించారు.



తుళ్లూరులో ప్రతిజ్ఞ చేస్తున్న న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బబిత

మల్కాపురం వద్ద న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో మంగళవారం రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి ఎం బబిత పాల్గొన్నారు. బబిత భారత రాజ్యాంగ పీఠికను చదివి కార్యాలయ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ సేవాధికా రసంస్థ ఉప కార్యదర్శి డాక్టర్ హెచ్ అమర రంగేశ్వర రావు, సహాయ కార్యదర్శి , ఎన్ జేజేశ్వర రావు, పాల్గొన్నారు

ప్రజాశక్తి -తాడికొండ : ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ఉపకులపతి డాక్టర్ ఆర్ శారదా జయలక్ష్మి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తాడికొండ పోలీస్ స్టేషన్ వద్ద డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బెజ్జం సాయి ప్రసాద్,యడ్లపల్లి గాంధీ రాంమోహనరావు, కుక్కమళ్ళ జగన్, తోకల నరసింహారావు, నరసింహారావు, చింతల భాస్కర్ రావు, తలతోటి పోలరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : పట్టణంలో పలుచోట్ల నిర్వహించిన వేడుకల్లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పిచారు. తెనాలి మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్ , స్టేషన్ రోడ్డులో నెలకొన్న అంబేద్కర్ విగ్రహానికి మాజి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ముత్యంశెట్టి పాలెం లోని అంబేద్కర్ విగ్రహానికి తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టి ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు పూలమాలవేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం ప్రజాస్వామ్యతంగా ప్రజా ప్రతి నిధులను ఎన్నుకునే విధానం విద్యార్థులకు మాక్ పోలింగ్‌ను ఉపాధ్యాయులు నిర్వహించారు.



మాట్లాడుతున్న రమణ

హింస లేని సమాజాన్ని సాధించాలి : ఐద్వా

ప్రజాశక్తి-గుంటూరు

సాంకేతికంగా ఎంతో ముందంజలో ఉన్నా మహిళలు, చిన్నారులకు రక్షణ లేని పరిస్థితి సమాజంలో ఏర్పడిందని ఐద్వా నగర అధ్యక్షురాలు జి.రమణ అన్నారు. ప్రపంచ హింసా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రగతి నగర్‌లో జరిగిన కార్యక్రమంలో రమణ మాట్లాడుతూ దేశంలో ప్రతిక్షణం ఎక్కడో ఒకచోట అమానవీయ సంఘటనలు, అత్యాచారాలు జరుగుతున్నాయని ఈదారుణాలను అరికట్టి హింస లేని సమాజ సాధన కోసం కృషి చేయా లని పిలుపునిచ్చారు. మహిళలకు కుటుంబంలోనే హింస ఎక్కు వగా ఉంటుందని, మహిళలు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు, అవమానాలకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని, మహిళా సాధికారత పేరుకే తప్ప ఆచరణలో లేదన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.పద్మ, ఫాతిమా, నాగలక్ష్మి, సుహాసిని, ఓబులేశ్వరి తదితరులు పాల్గొన్నారు



మానవహారంతో ఎసిసి కార్మికుల నిరసన

ప్రజాశక్తి-తాడేపల్లి

తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు మంగళవారం మానవహారంగా ఏర్పడి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ తక్షణమే యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరించాలని కోరారు. నాయకులు కోరపాటి స్టీవెన్ మాట్లాడుతూ పరిష్కారం అయ్యేంతవరకు తాము ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. మంత్రి నారాలోకేష్ జోక్యం చేసుకుని సమస్యను తక్షణం పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కే ఆదినారాయణ, ఎం ఆశీర్వాదం, సాంబయ్య, శారద, సారమ్మ, దుర్గ భవాని, దానయ్య, జోజి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ధరల నియంత్రణకు వ్యాపారులు సహకరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఉల్లిపాయల ధరలు నియంత్రించటానికి వ్యాపారులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి కోరారు. ఉల్లి పాయలు, వంట నూనెల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా స్థాయి ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవతేజ అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. బహిరంగ మార్కెట్‌లో ఉల్లిపాయ ధర రూ.70ల నుండి రూ.80లు ఉందని, సామాన్యులు ఇబ్బంది పడుతున్నారని కలెక్టర్ అన్నారు. ప్రజలకు సరసమైన ధరలలో నిత్యావసర సరుకులు అందజేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందుకు తగినట్లుగా వ్యాపారులు కూడా వారి అసోసియేషన్స్‌తో చర్చించుకుని సవివరంగా తెలియజేయాలన్నారు. ఉల్లిపాయలకు సంబంధించి కొత్త పంట రావడం మొదలైందని, మరికొద్దిరోజులలో ఉల్లి ధరలు నియంత్రణలోకి వస్తాయని మార్కెటింగ్ శాఖ అధికారులు తెలిపారు. వెల్లుల్లికి సంబంధించి ధరల గురించి హోల్‌సేల్ వ్యాపారులుతో మాట్లాడి ధరల తగ్గింపునకు ప్రయత్నం చేయాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించినారు. వంట నూనెల ధరలు నియంత్రణలోనే ఉన్నాయని, అవి కూడా తగ్గు ముఖం పడుతున్నాయని వంట నూనెల వ్యాపారులు తెలిపారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కోమలిపద్మ, మార్కెటింగ్, ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారి రాజబాబు, రవీంద్రబాబు, నున్న వెంకటేశ్వర్లు, జిల్లా వినియోగ దారుల కౌన్సిలర్ ఇంచార్జ్ హరిబాబు, వ్యాపారుల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా రోల్ అబ్జర్వర్ సూర్యకుమారి

తప్పులు లేని జాబితా రూపొందించాలి

ప్రజాశక్తి-గుంటూరు

స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025కు సంబంధించి క్లైములు, అభ్యంతరాల పరిష్కారనికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ తప్పులు లేని ఎలక్టోరల్ రోల్‌ను తయారు చేయాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రభుత్వ సెక్రెటరీ, ఎస్ఎస్ఆర్–2025 జిల్లా రోల్ అబ్జర్వర్ ఎ.సూర్య కుమారి అన్నారు. సూర్య కుమారి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మితో కలసి మొదటి పర్యటనలో భాగంగా కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశ ప్రారంభంలో జిల్లా రెవెన్యూ అధికారి షేక్. ఖాజావలి ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్‌కు జిల్లా ప్రొఫైల్ గురించి వివరించారు. ఎస్ఎస్ఆర్–2025కు సంబంధించి స్వీకరించిన, పరిష్కరించిన క్లైముల వివరాలు, అభ్యంతరాలు వివరించారు. క్లైములు, అభ్యంతరాలను కరారు చేసిన తరువాత తుది ప్రచురణ జనవరి 6వ తేదిన ముద్రించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సూర్యకుమారి మాట్లాడుతూ ఓటర్లు ఫార్మ్–8ని వర్తింప చేయటం ద్వారా ఒక కుటుంబానికి చెందిన ఓటర్లు, ఒక డోర్ నెంబర్, ఒక పోలింగ్ స్టేషన్‌లోనే ఉండేటట్లు చూడాలన్నారు. సమావేశంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, తెనాలి సబ్–కలెక్టర్ సంజన సింహా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగారాజు, లక్ష్మీ కుమారి, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించని కుళాయిలు తొలగించాలి

ప్రజాశక్తి-గుంటూరు : తాగునీటి పన్ను, మీటర్ల చార్జీలు చెల్లించని ట్యాప్ కనెక్షన్లు తొలగించాలని, పన్ను వసూళ్లలో రాజీలేదని, నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం జిఎంసి కౌన్సిల్ హాల్లో రెవెన్యూ, ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగ అధికారులతో పన్నుల వసూళ్లు, పారిశుధ్య పనులు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నీటి పన్ను బకాయిలు పెద్దఎత్తున పెండింగ్‌లో ఉంటు టన్నాయని, చెల్లించని నివాసాలకు, మీటర్ల చార్జీలు చెల్లించని కమర్షియల్ సంస్థల ట్యాప్‌లను తొలగింపునకు ఫిట్టర్లని కేటాయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, ఇంజినీరింగ్ అధికారులు పన్ను వసూళ్లలో సమన్వయం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రజారోగ్య విభాగ సమీక్షచేసి, ప్రత్యేక అధికారులు ప్రతిరోజూ మస్టర్‌కి వెళ్లి మెరుగైన పారిశుధ్య పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పనితీరు మార్చుకోవాలన్నారు. ఎన్‌పిసిఐ, ఇళ్ళ జియో ట్యాగ్‌ల గురించి సమీక్షించి పలు సూచనలు చేశారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, టి.వెంకట కష్ణయ్య, సిహెచ్.శ్రీనివాస్, సిఎంఓహెచ్ఓ డాక్టర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



ముగిసిన ఫార్మసీ వారోత్సవాలు

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాలలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి .సింహాచలం హాజరై మాట్లాడారు. ఫార్మసి రంగంలో విద్యతోపాటు మల్టీ నేషనల్ కార్పొరేషన్ సంస్థలలో ఉద్యోగాలు సాధించాలని, విద్యార్థులు లక్ష్యం దిశగా అడుగులు వేయాలని సూచించారు. గెలుపోటములు సహజమని పేర్కొన్నారు. కృషి, పట్టుదలతో ముందుకు కొనసాగాలని నిర్దిష్టమైన ప్రణాళిక పెట్టుకుని సాధించుకోవాలని అన్నారు. అనంతరం రెండు రోజులు నిర్వహించిన వివిధ పోటీలలో రంగోలి, ఎలక్ట్రిషన్, క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఏ. ప్రమీలరాణి, డాక్టర్ డి. రవిశంకర్ రెడ్డి, డాక్టర్ యు .అన్నపూర్ణ, డాక్టర్ కే. ఈ. ప్రవళిక, డాక్టర్ పి. రవి, డాక్టర్ ఎం. గాయత్రి రమ్య, కె .విజయ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ హిత కప్పులు, బ్యాగుల నమూనాకు బహుమతి

- రామకృష్ణాపురం గురుకుల పాఠశాలలో ముగిసిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన
- విజేతలకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ద్వారా బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

విద్య వల్ల సమాజంలో గౌరవం లభిస్తుందని, విద్యతోపాటు వైజ్ఞానిక ప్రదర్శనలు, క్రీడల్లో విద్యార్థులు రాణించాలని విద్యార్థులకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సూచించారు. మండలంలోని రామకృష్ణాపురం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన మంగళవారం ముగిసింది. ప్రతిభా పాఠవాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గురుకుల పాఠశాలలో తాగునీటి సౌకర్యం కోసం ఆల్కలైన్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తానని చెప్పారు. రాజకీయాలకు, దూరంగా విద్యా వ్యవస్థను ఉంచేలా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తొలుత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళుర్పించగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.



విజేతలు.. సైన్స్ విభాగంలో పార్వతీపురం మన్యం జిల్లా, జగ్గయ్యపేట గురుకుల విద్యార్థి పి.గౌతమ్ తయారు చేసిన అన్ పొల్యూటెడ్ పేపర్ కప్స్ బ్యాగ్స్ మేకింగ్ ఫ్రమ్ బనాన స్టీమ్ నమూనాకు మొదటి బహుమతి లభించింది. ఐసిటి విభాగంలో విశాఖపట్నం స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థిని ఎం.రోడఇవాంజలీ తయారు చేసిన మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ నమూనాకు మొదటి బహుమతి దక్కింది. సైన్స్, సోషల్, మ్యాథ్స్, ఐసిటి, ఆర్ట్స్, క్రాఫ్ట్స్ విభాగాల్లో నమూనాలను తయారు చేసిన జూనియర్, సీనియర్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గురుకుల విద్యాలయాల అదనపు కార్యదర్శి కె.సునీల్ రాజ్, సంయుక్త కార్యదర్శి ఎన్.సంజీవరావు, డిసిఒ కె.పద్మజ, నందిగామ సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి, ప్రిన్సిపాల్ జాన్సన్ పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తా చాటిన పల్నాడు క్రీడాకారులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



సౌత్ ఇండియా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పల్నాడు జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. నవంబర్ 22 నుండి నవంబర్ 25వ తేదీ వరకు తమిళనాడులో జరిగిన పోటీల్లో సీనీయర్ మెన్, జూనియర్, సబ్ జూనియర్, ఉమెన్ విభాగాల్లో రాష్ట్ర జట్టుకు పల్నాడు జిల్లాకు చెందిన ముగ్గురు ప్రాతినిధ్యం వహించారు. వీరిలో ఒకరు బంగారు పతకం, ఒకరు వెండి, ఒకరు కాంస్య పతకాన్ని సాధించారు.

పసుపులేటి వంశీకృష్ణ డెడ్ లిఫ్ట్‌లో 295 కిలోలు ఎత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. సినియర్ 66 కిలోల విభాగంలో దాచేపల్లి, పెదగర్లపాడు కుచెందిన మాదాసు అశోక్ కుమార్ 585 కిలోలు ఎత్తి వెండి పతకం సాధించాడు. జూనియర్ 74 కిలోల విభాగంలో సత్తెనపల్లికి చెందిన పసుపులేటి వంశీకృష్ణ 695 కిలోలతో రజత పతకం సాధించాడు. 120 కిలోల విభాగంలో గుడిపూడికి చెందిన లింగిశెట్టి శివనాగేశ్వరరావు 660 కిలోలతో బంగారు పథకాన్ని సాధించాడు. వీరిని పల్నాడు జిల్లా అసోసియేషన్ కార్యదర్శి, అంతర్జాతీయ క్రీడాకారులు పసుపులేటి సురేష్, పల్నాడు జిల్లా పవర్ లిఫ్టింగ్ అధ్యక్షులు జిమ్ రాజు, తిరుమలశెట్టి శంకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాతంగి సాంబశివరావు, కత్తి పవన్, మాతంగి రాహూల్ గౌతమ్, జి.రమేష్, శాంతయ్య అభినందించారు.



సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్మే భాష్యం ప్రవీణ్ తన కార్యాలయంలో మంగళవారం అందించారు. పెదకూరపాడుకు చెందిన పర్చూరి వెంకటేశ్వర్లుకు రూ.2 లక్షలు, బెల్లంకొండ వెంకట్రావుకు రూ.73772, దర్శి విమలకు రూ.108600, షేక్ సల్మాకు రూ.20 వేలు, మునిపల్లి వైదేహిరూ.184716, త్యాళ్లూరుకు చెందిన తాటి రామకృష్ణకు రూ.217200, చిర్రా ఆదిరెడ్డికి రూ.217200, మల్లెల సాంబయ్యకు రూ.217200, గుత్తికొండ కృష్ణారెడ్డికి రూ.73889, షేక్ కుషబుకు రూ.49492, గారపాడుకు చెందిన కంకణాల సైదారావుకు రూ.25 వేలు, కాశిపాడుకు చెందిన చిన్నంచెట్టి కాంత్‌కి రూ.15 వేల చెక్కులను అందించారు. కార్యక్రమంలో నాయకులు బి.రామగోపాల్రావు, పి.రామారావు, వి.అప్పారావు, ఆంజనేయులు, సత్యనారాయణ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పెదకూరపాడు

విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో బుధవారం ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఎఇ రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రాన్స్‌ఫారం ఏర్పాటు నేపథ్యంలో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.



నూతన కమిటీని సత్కరిస్తున్న ఎమ్మెల్యే పుల్లారావు

అర్యవైశ్య సంఘం చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులుగా కొత్త కోటేశ్వరరావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా కొత్త కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా రాచమల్లు సూర్యారావు, కోశాధికారిగా భవనాశి కోటేశ్వరరావు ఎన్నికయ్యారని సంఘం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును కలవగా వారిని ఎమ్మెల్యే సత్కరించారు.

రేషన్ షాపులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి- మాచర్ల



మాచర్ల పట్టణ, మండల పరిధిలోని 10 రేషన్ షాపుల డీలర్‌షిప్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మాచర్ల ఇన్‌ఛార్జి తహశీల్దార్ బత్తుల వాణి మంగళవారం తెలిపారు. పట్టణంలోని 1, 2, 11, 22, 24 రేషన్ షాపులు, మాచర్ల మండలంలోని 67, 61, 47, 37, 32 రేషన్ షాపుల డీలర్లు మరణించారని, సదరు షాపులకు నూతన డీలర్ల నియామకానికి వచ్చేనెల 4వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకోవటానికి స్థానికులై ఉండాలని, పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన 18-40 ఏళ్లవారు అర్హులని ఇన్‌ఛార్జి తహశీల్దార్ పేర్కొన్నారు.

ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కానివ్వొద్దు

పర్యాటక అభివృద్ధిపై దృష్టి పెట్టాలి - ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించండి : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే పరిష్కరించాలని మండల స్థాయి అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. మంగళవారం గురజాల ఆర్డీఓ కార్యాలయ సమావేశం మందిరంలో రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఫిర్యాదుల పరిష్కారానికి ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించాలని ఆర్‌డిఓకు సూచించారు. భూ సంబంధిత విషయాల్లో అవకతవకులు పాల్పడవద్దని, రికార్డులు తారుమారు చేయడం వంటివి చేయవద్దని అన్నారు. తెలియక తప్పు చేస్తే పరిష్కరించాలన్నారు. అర్జీదారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలన్నారు. రెవిన్యూ సంబంధిత విషయాలపై క్షేత్రస్థాయిలో పర్యటించి వాటిని తక్షణమే పరిష్కరించాలని చెప్పారు. రేషన్ బియ్యం ఇతర రాష్ట్రాలకు అక్రమంగా రవాణా కాకుండా చూడాలన్నారు. గురజాల డివిజన్ పరిధిలో ప్రభుత్వ భూములు ఉన్నాయని, పరిశ్రమల ఏర్పాటుకు అనువైన ప్రదేశంగా ఉంటుందని చెప్పారు. ఈ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. డివిజన్ పరిధిలో పర్యాటక అభివృద్ధికి అవకాశం ఉందని, గుత్తికొండ బిలం, దైద వంటి క్షేత్రాలను పర్యాటక అభివృద్ధి దిశగా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నాగార్జునసాగర్ ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పీఠికను చదివి ప్రత్షి చేయించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, జిల్లా రెవెన్యూ అధికారి మురళి, గురజాల రెవెన్యూ డివిజనల్ అధికారి మురళీకృష్ణ పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్, పిఈటి

సాఫ్ట్‌బాల్ రాష్ట్ర జట్టుకు సెయింట్ ఆన్స్ విద్యార్థులు

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

సాఫ్ట్‌బాల్ రాష్ట్ర జట్టుకు పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. 68వ ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు చిత్తూరు జిల్లా అరగొండ పట్టణంలో ఈనెల 22, 23, 24 తేదీల్లో జరిగాయి. ఈ పోటీలకు ఉమ్మడి 13 జిల్లాల బాలబాలికల జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలు అనంతరం జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్ర జట్టును ఎంపిక ఎంపిక చేశారు. ఈ జట్టులో సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు మత్తే భూపేంద్ర కుమార్, మత్తే విజయలక్ష్మి స్థానం దక్కించుకున్నారు. వీరు వచ్చేనెల మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఎంపికైన వారిని స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ తుమ్మ సుజాత అభినందించారు. జాతీయ స్థాయిలో ప్రతిభచాటి రాష్ట్రానికి, దేశానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలన్నారు. అభినందించిన వారిలో పిఇటిలు మత్తే కుమార్, ప్రతాప్, సిస్టర్ శ్వేత, సంతోష్, రత్న ప్రకాష్, వెంకట్, వినేష్, సౌర్రాజు, ప్రసాద్, కొండలు, మధురవాణి, లీల, మెర్సి, శ్రీదేవి ఉన్నారు.



ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి- వెల్దుర్తి


దేశంలోని మారుమూల ప్రాంతాల్లోని ఆదివాసీ, గిరిజనుల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన్‌మన్ పథకం (ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ్ మహా అభియాన్) కింద మండల పరిధిలోని లోయపల్లి చెంచుగూడెంలో గృహాలు మంజూరు చేసినట్లు ఎంపిడిఒ ప్రసాద్‌రావు తెలిపారు. ఈ పథకం కింద చెంచులు చేపట్టిన గృహ నిర్మాణాలను మంగళవారం పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు మంగళవారం బహుమతులు అందజేశారు. ఏపీఆర్జేసి ప్రిన్సిపాల్ సరోజిని ద్వారా బహుమతులను ప్రదానం చేశ్మారు. గ్రంథాలయ అధికారి ఎం.రమేష్ నాయక్ పాల్గొన్నారు.





మాట్లాడుతున్న డాక్టర్ సాయి ప్రసాద్

వందపడకల ఆసుపత్రికి జనవరిలో శంకుస్థాపన

నారా లోకేష్‌కు డిసెంబర్‌లో ప్రజారోగ్యవేదిక ఆధ్వర్యంలో సన్మానం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా నిర్మించడానికి రాష్ట్ర మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ కృషి చేసినందుకు గాను డిసెంబర్ మొదటి వారంలో ప్రజా ఆరోగ్య వేదిక, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంగళగిరి సాధన కమిటీ ఆధ్వర్యంలో సన్మాని స్తున్నట్లుగా ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె వి ఎస్ సాయి ప్రసాద్, మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకల సాధన కమిటీ కన్వీనర్ డాక్టర్ మాజేటి వంశీకృష్ణ మంగళవారం దేవస్థానం రోడ్ల గల డాక్టర్ వంశీకష్ణ హాస్పిటల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. ఈ మేరకు ప్రజా ఆరోగ్య వేదిక, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంగళగిరి సాధన కమిటీ సభ్యులు మంత్రి నారా లోకేషన్ కలిసి ధన్యవాదాలు తెలిపినట్లుగా చెప్పారు. ఎన్నికల సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీని సత్వరమే క్యాబినెట్ ఆమోదం, నిధుల కేటాయింపు, పోస్టులు మంజూరు వంటి కీలకమైనవి త్వరితగతిన కార్యరూపంలోకి తెచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే కార్యాచరణ ప్రణాళికపై వివరించి నట్లుగా తెలిపారు. 2025 జనవరి లో శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని చెప్పారు.

న్యాయవాదులకు ఎఐ ద్వారా ప్రపంచవ్యాప్త అవకాశాలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు



ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీతో రాబోవు కాలంలో న్యాయ రంగంలోని యువతకి కూడా ప్రపంచవ్యాప్త అవకాశాలు దక్కుతాయని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కే. గంగాధర్ రావు అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ వి .బాల మోహన్ దాస్ సెమినార్ హాల్లో జరిగిన కార్యక్రమానికి గంగాధరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. సభాధ్యక్షులుగా పీజీ డిపార్ట్మెంట్ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ అధిపతి ప్రొఫెసర్ ఎల్. జయశ్రీ వ్యవహరించారు. అమెరికా దేశం నుంచి కావేటి లా సంస్థ ప్రతినిధిగా విచ్చేసిన ప్రపంచ స్థాయి న్యాయవాది కావేటి శ్రీనివాస్ మాట్లాడుతు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా మనకు చోదక రహిత వాహనాలు వంటి సాంకేతికత సహాయపడుతున్నప్పటికీ, అయితే వాటి వల్ల ఏర్పడే ప్రమాదాలకి ఎవరు కారణం అనేదానిమీద అనేక అనుమానాలు తలెత్తుతున్నాయని చెప్పారు. మానవ పరిజ్ఞానంతో ఎంత సాంకేతికత వృద్ధి చెందినప్పటికీ మానవ ఉపాధి అవకాశాలకి ఎప్పటికీ ఢోకా ఉండబోదన్నారు. అమెరికా వంటి దేశాలలో రోబో లాయర్లు, జడ్జిలు వచ్చేస్తున్నారని మనం ఇంకా ఆ స్థాయికి చేరుకోలేకపోవడం బాధాకరమన్నారు. తన కావిటిలా సంస్థ ద్వారా యువ న్యాయవాదులకి శిక్షణ ఇచ్చే నిమిత్తం వారి కోసం సుమారు 16 దేశాలలో తమ కార్యాలయాలు పనిచేస్తున్నాయని వివరించారు. ఇలాంటి విశ్వవిద్యాలయాలు తనతో కలిసి వస్తే వారందరికీ ఈ న్యాయవృత్తిలో సాంకేతికతను పెంపొందించి వారిని సంవత్సరానికి మూడు కోట్లకు పైగా సంపాదించుకునే కుబేరులుగా మారుస్తానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ కమిషనర్ పి. శామ్యూల్ జోనాథన్ వర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ కామర్స్ అండ్ లా ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ తదితరులు ప్రసంగించారు.

ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎంటిఎంసి పరిధి తాడేపల్లి సీతానగరం శుభం కళ్యాణ మండపంలో మంగళవారం అమరావతి కంటి ఆసుపత్రి ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ వేణు నాదెళ్ల, డాక్టర్ శైలజ కేతినేని ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తక్కువ ఖర్చుతో కళ్ళజోళ్ళు అంద జేశారు. ఈ సందర్భంగా అమరావతి కంటి ఆసుపత్రి మేనేజర్ స్వరూప్ మాట్లాడుతూ దాదాపు 100 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు, కళ్ళజోళ్ళు అవసరమైన వారికి తక్కువ రుసుముతో అందజేసినట్లు తెలిపారు. అలాగే ఆపరేషన్ అవసరమైన వారికి ఆరోగ్య శ్రీ కార్డు ద్వారా ఆపరేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. మరల 29న ఇక్కడే ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తుస్తామని తెలిపారు. కార్యక్రమంలో అమరావతి కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది భువన, సతీష్, జ్యోతి, అమీనా,టీడీపి నాయకులు దేవినేని గోపినాథ్,తదితరులు పాల్గొన్నారు.

4న వర్సిటీ వికాస ఎన్నికలు

ప్రజాశక్తి -ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఉద్యోగ సంఘం (వికాస) కార్యవర్గానికి నిర్వహించే ఎన్నికలు డిసెంబర్ 4వ న నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి ప్రొఫెసర్ ఎస్. మురళీ మోహన్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం మాజీ వికాస అధ్యక్షుడు టి. అనిల్ కుమార్, కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు, సభ్యుల సమక్షంలో ఎన్నికల తేదీలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నోటిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను ప్రొఫెసర్ మురళి మోహన్ వెల్లడించారు. బుధవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించారు. నామినేషన్ల సమర్పణకు ఈనెల 27, 28 తేదీలను, నామినేషన్ల ఉపసంహరణ 29, 30 తేదీలలో ఉండేటట్లు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో నిలిచిన వారి వివరాలను అదే రోజు మధ్యాహ్నం వెల్లడిస్తామని చెప్పారు.



చేనేత కార్మికుల సమస్యలపై లోకేష్‌కు వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్రంలో చేనేత కార్మికులు, చేనేత సహకార సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రి నారా లోకేష్ కు 17 డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశామని ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావుతెలిపారు. మంత్రి సానూకూలంగా సమస్యలపట్ల స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలమర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారం కాక, చేతినిండా పని లేక ఉపాధిని కోల్పోయిన చేనేత కార్మికులు అప్పుల ఊబిలో కూ రుకుపోతూ ఆత్మహత్యలకు ఆకలి చావులకు బలవుతున్నారని నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు సంవత్సరాలకు పైగా చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం నుండి రావలసిన 172 కోట్ల రూపాయల బకాయిలు గత ఆరు సంవత్సరాలుగా రాకపోవటంతో ఆయా సహకార సంఘాలు ఆర్థిక పరమైన ఇబ్బందులను ఎదుర్కొంటూ కార్మికులకు పని చూపలేని దుస్థితిలో ఉన్నాయని ఆయన అన్నారు. చేనేత కార్మికుల కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందించాలని, చేనేతకు ప్రసిద్ధిగాంచిన ధర్మవరంలో ఎన్ ఫోర్స్ మెంట్ ఆఫీసు ను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే చేనేతపై కేంద్ర ప్రభుత్వం విదించిన జిఎస్టీని రద్దు చేయాలని కోరినట్లుగా తెలిపారు. మంత్రి లోకేష్ ను కలసిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కడుపు కన్నయ్య, సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, మాజీ అధ్యక్షులు కట్టా హేమ సుందరరావు, మంగళగిరి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు,రాష్ట్ర సమితి నాయకులు గజవల్లి వెంకట కష్ణ, డి. ఈశ్వరరావు, బి. గిరిబాబు, కొడాలి రామ కోట్టేశ్వరరావు, జి. లక్ష్మీ, విగ్నేశ్వర రావు, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు. జి పరమేశ్వరరావు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - తాడికొండ : ఆటో డ్రైవర్లు తప్పకుండా నిబంధనలను పాటించాలని ఆర్టీవో అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం తాడికొండ అడ్డరోడ్డు వద్ద వాహన తనిఖీలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ పరిమిత మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం, డ్రైవర్ పక్కన ఇద్దరినీ కూర్చోబెట్టడం కోరి ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడమే అన్నారు. టాటాఎస్ వాహన డ్రైవర్లు వాహన వెనుక భాగాన పూర్తిగా మూసివేయాలని, మైనర్‌ల కి వాహనాలు ఇస్తే వాహన యజమానులపై కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధిగా డ్రైవర్లు లైసెన్సులు, ఇన్సూరెన్స్ వాహన సంబంధిత పత్రాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సరైన పత్రాలు లేని వాహనాలకు అపరాద రుసుము విధించారు. కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ గుంటూరు వన్ డిపో మేనేజర్ రామకష్ణ,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డిజి నాయక్,కంట్రోలర్ స్టాఫ్, శంకర్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



కౌన్సిల్‌లో సమస్యలపై స్పందన

27వ వార్డులో చైరపర్సన్, కౌన్సిలర్ పారిశుధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పట్టణ సుందరీకరణకు ప్రజలు సహకరించాలని తెనాలి మున్సిపల్ చైర్ పర్సన్ తాడి బోయిన రాధిక అన్నారు. స్థానిక 27వ వార్డులో నెలకొన్న పారిశుధ్య పనులను మంగళవారం పరిశీలించారు. సోమవారం మున్సిపల్ అత్యవసర సమావేశంలో బోయపాటి అరుణ లేవనెత్తిన వార్డు సమస్యలపై ఆమెతో కలసి పరిశీలించారు. కాల్వల్లో పేరుకుపోయిన వ్యర్థాలు, పూడికలను కార్మికులు తొలగించారు. సమస్యలపై పారిశధ్య కార్మికులకు తగు సూచనలు, సలహాలు చేశారు. శివారు ప్రాంత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పట్టణ సుందరీకరణలో భాగంగా ప్రజలు తమవంతు సహకారాలు అందించాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులును ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనరు లక్ష్మీపతి, అసిస్టెంట్ ఇంజనీరు సునీల్, ఎంహెచ్ఒ డాక్టర్ హెలెన్ నిర్మల, సిబ్బంది పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ వితరణ

ప్రజాశక్తి - తెనాలి రూరల్ : అనేక సేవాకార్యక్రమాలు ద్వారా సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి స్నేహ సంస్థ మంగళవారం తెనాలి ప్యాడిసన్ పేటలోని డగ్లస్ మెమోరియల్ రెసిడెన్షియల్ ఎలిమెంటరి స్కూలు విద్యార్థులకు అవసరమైన స్టీల్ ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. క్లబ్ ప్రెసిడెంట్ నేరెళ్ల వెంకట కృష్ణ మోహన్ రావు ఆర్థిక సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ ఫిజియో థెరపి డాక్టర్ రాజ్ కుమార్, ప్రధానఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి - మంగళగిరి

ఆధునిక టెక్నాలజీ పెరుగుతున్న తరుణంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ జి సత్య స్వరూపణి అన్నారు. మంగళగిరి గౌతమ్ బుద్ధ రోడ్డు లోని రాయల్ బంకెట్స్ హాల్లో మంగళవారం ఎస్‌బిఐ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహనలో ఆమె మాట్లాడుతు పెద్ద నోట్లు రద్దు తర్వాత డిజిటల్ బ్యాంకింగ్ సర్వీస్ పెరగడంతో సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, అమాయకుల నుండి డబ్బులు కాజేయడానికి వైట్ కాలర్ నేరస్తులు పెరిగిపోతున్నారని అన్నారు. గుంటూరు సైబర్ సెల్ అధికారి కిషోర్ మాట్లాడుతూ అత్యాశతో ఈజీగా డబ్బు సంపాదించాలని ఆలోచనలో ఉన్న వారిని సైబర్ క్రైమ్ వారు ఎంచుకుంటారని అన్నారు. ఎక్కువగా గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రానికి చెందినవారు ఈ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. రాత్రి 11 గంటల తర్వాత కాల్స్ వస్తాయని అవి వచ్చినప్పుడు వాటిని జాగ్రత్తగా చూసి పోను లిఫ్ట్ చేయాలని అన్నారు. బాధితులు సంఘటన జరిగిన 24 గంటల్లోపు 1930 నంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ ఎన్ ప్రభాకర్, బ్రాంచ్ మేనేజర్లు వి కోటేశ్వరరావు, సిహెచ్‌ఎల్‌ఎన్ బి రాజనేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతి గౌడ్‌కు పోలీస్‌శాఖ సన్మానం

ప్రజాశక్తి - మంగళగిరి



గుంటూరు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా మీకోసం ప్రోగ్రాంలో ఉమెన్స్ సేఫ్టీ వెహికల్ ప్రారంభోత్సవం సందర్భంగా పలువురు మహిళలను సత్కరించారు. విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఫౌండర్ స్వాతి గౌడ్ సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్, ఎస్‌పి సతీష్ కుమార్ ఘనంగా సత్కరించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలు చెందిన మహిళలు పోలీస్ శాఖ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మరుగుదొడ్లకు మరమ్మతులు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం లో భాగంగా మన మరుగుదొడ్డి - మన ఆత్మ గౌరవం కార్యక్రమంలో భాగంగా గొట్టిపాడులో మంగళవారం ఎంపిడిఒ కోడూరి శివ పార్వతి కమ్యూనిటి మరుగుదొడ్ల మరమ్మతులకు ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. ప్రత్తిపాడు సచివాలయం -2 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పరిధిలో నీటి పంపు మోటర్ రిపేర్ సమస్య గుర్తించి దానిని త్వరిత గతిన పూర్తి చేయాలి అని పంచాయతీ కార్యదర్శి కి తెలిపారు. కార్యక్రమంలో మండల పంచాయతీ రాజ్ శాఖ అధికారి జి.రవి కుమార్, స్వచ్ఛ భారత్ మిషన్ మండల రిసోర్స్ కో ఆర్డినేటర్ డి . శ్రీనివాసరావు,ప్రత్తిపాడు ఇంచార్జి కార్యదర్శి షేక్.ఖాజా వలి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లావణ్య పాల్గొన్నారు.

ఉండవల్లిలో 47వ రోజు ప్రజాదర్బార్

ప్రజాశక్తి - తాడేపల్లి

ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఉండవల్లి తన నివాసంలో కొనసాగిస్తున్న ప్రజా దర్బార్ మంగళవారం నాటికి 47వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలు పరిష్కరించమని మంత్రికి అర్జీలు అందజేశారు. నెల్లూరు జిల్లా ముత్తుకూరు గ్రామంలో 325 గజాల స్థలాన్ని ఏ శ్రీనివాసులు రెడ్డి కుటుంబం ఆక్రమించుకుందని, పూడిపర్తి గ్రామానికి చెందిన పోతిరెడ్డి ఇందిరమ్మ మంత్రికి ఫిర్యాదు చేసింది . తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ గా పనిచేస్తూ 2006లో తన తండ్రి గుండెపోటుతో మరణించాడని, కారుణ్య నియామకాల కింద అన్ని అర్హతలు ఉన్న తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని సరిశెట్టి సాయి సునీత కుమారి కోరింది. ఎస్సీఐఎం ప్రభుత్వ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న తానేత రాజేశ్వరిని అదే కళాశాలలో పనిచేస్తున్న సూపరింటెండెంట్ కెవిఎస్ రాజేష్ వేధిస్తున్నాడని, ప్రిన్సిపల్ పట్టించుకోవడం లేదని న్యాయం చేయాలని మంత్రిని కోరింది.అందరికీ న్యాయం చేస్తామని లోకేష్ ఆమె ఇచ్చారు. గుంటూరు మిర్చి యార్డ్ లో తమకు కమిషన్ ఏజెంట్గా లైసెన్స్ మంజూరు చేసే విధంగా చొరవ చూపాలని షేక్ చిన్న బాజీ, టి లక్ష్మారెడ్డి అర్జీ అందజేశారు.

ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వమే కొనాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా వరి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. రైతులు అనేక వ్యయ ప్రయాసాలకోర్చి ధాన్యాన్ని పండించారని, తుపాను హెచ్చరికతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వ కనీస మద్దతు ధర రూ.1740 వుండగా త్వరగా అమ్ముకోవాలని ప్రైవేటు వ్యాపారులకు రూ.1300 నుండి రూ.1400లకే అమ్ముకుంటున్నారని అన్నారు. యంత్రాలతో కోసిన ధాన్యంలో సహజంగానే తేమ శాతం ఎక్కువగా వుంటుందని, దీనిని ఆధారం చేసుకుని మిల్లర్లు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారన్నారు. ఫలితంగా బస్తాకు రైతు రూ.400లు నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వమే మిల్లర్లచేత కొనుగోలుకు ప్రోత్సహిస్తుందని, నేరుగా ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు పెట్టి ఎఫ్‌సిఐ ద్వారా కొనగోలు చేయాలని, అన్ని మండల కేంద్రాలలో కొనగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. గుంటూరు జిల్లాలో 1,84,190 ఎకరాలలో పంట కోతకు వచ్చిందన్నారు. మద్దతు ధరకు కొనగోలు చేయకపోతే కోట్లలో నష్టవాటిల్లుతుందన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రతిగింజ కోనుగోలు చేస్తామని ప్రకటించినా ఆచరణలో అమలు జరగడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మద్దతు ధరకు కోనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు.


మాట్లాడుతున్న నర్రా శ్రీనివాసరావు

అదానీ ఆర్థిక అరాచకాలపై విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి-గుంటూరు

అవినీతి, ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలతో అమెరికాలోని న్యూయార్క్ న్యాయ స్థానంలో గౌతమ్ అదానీతో సహా పలువురుపై కేసులు నమోదు చేసిన నేపథ్యంలో మొత్తం ఈ ఉదంతంపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ కార్యదర్శి నర్రా శ్రీనివాస్ కోరారు. మధ్యతరగతి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో మంగళవారం 'అదానీ ఆర్థిక అరాచకాలు - దేశ ప్రజలపై ప్రభావం' అనే అంశంపై బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి స్టడీ సర్కిల్ కన్వీనర్, విశ్రాంత ఇంజనీర్ జి.వెంకట్రావు అధ్యక్షత వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ఒప్పందాలకు సంబంధించి అమెరికా ఇన్వెస్టర్లను, గ్లోబల్ ఆర్థిక సంస్థలను మోసం చేశారని సాక్షాత్తు అమెరికన్ జస్టిస్ శాఖ, స్టాక్ మార్కెట్‌ను నియంత్రించే అక్కడి ఎస్.ఇ.సి స్వయంగా కేసులు పెట్టడం తీవ్రంగా పరిగణించాల్సిన అంశాలని అన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ సోలార్ విద్యుత్‌కు సంబంధించి అదానీతో గతంలో చేసుకున్న ఒప్పందాలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, వాటిని సమీక్షించాలని అన్నారు. మధ్యతరగతి ఉద్యోగుల సమన్వయ కమిటీ కన్వీనర్ వి.వి.కే. సురేష్ ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న బడా కార్పొరేట్ అనుకూల విధానాల ఫలితంగానే ఒక ప్రక్క భారీస్థాయి ఆర్థిక నేరాలు మరో ప్రక్క తీవ్రమైన ఆర్థిక అసమానతలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థలు, సంఘాల తరపున అవధానుల హరి, కె.నళినీకాంత్, అబ్దుల్ సలీం, ఎమ్. కళాధర్, ఎమ్.ఎ. చిష్టీ, కాపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెమ్మసానిని కలిసిన సిసిఐ సిఎమ్‌డి

పత్తి రైతుల సమస్యలపై లలిత్ కుమార్ గుప్తా చర్చలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



పత్తి రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు. ఢిల్లీలోని సంచార భవన్ లో మంగళవారం సిసిఐ సిఎండి లలిత్‌కుమార్ గుప్తా మంత్రి పెమ్మసానిని మర్యాదపూర్వకంగా కలిశారు. తేమ శాతం అదనంగా ఉందనే నెపంతో రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదని ఆయన తెలిపారు. ఈ - క్రాప్ తదితర అంశాల్లోనూ ఎదురవుతున్న సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు. పెమ్మసాని ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన అనంతరం లలిత్ కుమార్ గుప్తా రైతుల సమస్యల పరిష్కారం కోసం 'కాటన్ యాలీ' యాప్ ద్వారా ఒక నూతన పరిష్కారం అందుబాటులోకి తెచ్చామంటూ తెలిపారు. ఆ యాప్ ద్వారా పత్తి ప్రొక్యూర్ మెంట్ ఉత్పత్తి తదితర వివరాలతో పాటు ఆధార్ లింక్, బ్యాంక్ అకౌంట్ అనుసంధానం ద్వారా రైతులకు నగదు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్టు లలిత్ కుమార్ గారు వివరించారు. అయితే పూర్తిస్థాయిలో ఆ యాప్ ను అందుబాటులోకి తీసుకురావడం వల్ల రైతులకు వీలైనంత త్వరగా న్యాయం చేయొచ్చని తెలిపారు. అలాగే గత వారం సమావేశంలో చెప్పిన ప్రకారం అన్ని కేంద్రాల్లోనూ కొనుగోళ్ళను ప్రారంభించి, వేగవంతం చేసినందుకు పెమ్మసాని కృతజ్ఞతలు తెలిపారు.

గుంటూరులో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరంలో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని విస్తృతంగా నిర్వహించారు. రాజ్యాంగప్రవేశికను పట్టించి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.



నెహ్రూ యువకేంద్రం, జిఎంసి ఆధ్వర్యంలో..

సర్వ శ్రేష్ఠ రాజ్యాంగం భారత రాజ్యాంగం అని జాయింట్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ అన్నారు. మంగళవారం స్థానిక లాడ్జి సెంటర్‌లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖా నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ గుంటూరు, జిఎంసి సంయుక్త ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ భార్గవ్‌తేజ, ఎమ్మెల్యే గళ్ళా మాధవి, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ రాజ్య సంచాలకులు అంశుమాన్ ప్రసాద్ దాస్, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు , డిఆర్ఒ ఖాజావలి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళి అర్పించారు. రాజ్యాంగం ప్రాధాన్యం, అంబేద్కర్ ఆశయాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అంబేద్కర్ విగ్రహం నుండి బందావన్ గార్డెన్స్, ఎన్‌టిఆర్ స్టేడియం వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈపాదయాత్రను ఎమ్మెల్యే గళ్లా మాధవి ప్రారంభించారు. కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.రమేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

డిఇఒ కార్యాలయంలో.. : డిఇఒ కార్యాలయంలో 75వ రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. పాఠశాల విద్య ఆర్‌జెడి లింగేశ్వరరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ ఏడీ యస్.నిర్మలారాణి, ఉర్దూ డిఐ ఖాసిం సిబ్బంది పాల్గొన్నారు.



ఎంపిడిఒ కార్యాలయంలో.. : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు ఎంపిడి కార్యాలయంలో, గొర్లవారిపాలెంలో రాజ్యాంగ పీఠిక పఠించారు. ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, ఎంపిడిఒ బి.శ్రీనివాసరావు, గొర్లవారిపాలెం సర్పంచ్ ఎన్.అప్పమ్మ, మండల విస్తరణాధికారి కె.శ్రీనివాసరావు, ఎంఇఒ ఖుద్దూస్, ఎంపిడిఒ కార్యాలయ ఏఒ కె.విద్యాసాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కెఎల్‌పి స్కూల్లో.. : జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి స్కూల్లో నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవంలో పాఠశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణ ప్రసాద్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి, విద్యార్థులకు రాజ్యాంగ రచన, ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.రత్తయ్య, ఏఒ వెంకట్రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో.. : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక న్యాయం సాధిద్దాం అనే నినాదంతో దళిత, బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శంకర్‌విలాస్ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాగళ్ల ప్రకాష్, గంటా ప్రభుదాస్, సాదు మాల్యాద్రి, జిఆర్.భగత్‌సింగ్, ఎం.సుధాకర్, పి.ప్రసాద్, పి.మణికుమారి తదితరులు పాల్గొన్నారు.



బిసి సంక్షేమ సంఘం ఆఫీసులో.. : స్థానిక చుట్టుగుంటలోని బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్, నాయకులు నక్కల నాగరాజు, వెంకట్రావు, గురుప్రసాద్ తదితరులు పూలమాల వేసి నివాళి అర్పించారు.



జెసి న్యాయ కళాశాలలో.. : స్థానిక జెసి లా కాలేజి, దళిత స్త్రీ శక్తి సంయుక్త ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగం- సమానత్వం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.జి.శంకర్ ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.సుధాకర్‌బాబు అధ్యక్ష ఉపన్యాసం చేశారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావతి, దళిత స్త్రీ శక్తి అధికారి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆఫీసులో.. : స్థానిక ఎపిజిఇఎ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సంఘ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు చాంద్‌భాషా, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమలత, జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు కేశవరెడ్డి, నగర అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.





సెయింట్ ఆన్స్ కాలేజీలో... : స్థానిక గోరంట్లలోని సెయి ంట్ ఆన్స్ మహిళా కాలేజిలో రాజ్యాంగ దినోత్సవం వేడు కలు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ప్రిన్సిపాల్ రెవరెసెండ్ సిస్టర్ సంధ్య అధ్యక్షత వహించారు. రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్ స్కూల్‌లో.. : అమరావతి రోడ్డులోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ సిస్టర్ జి.విమల మేరీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ అమలామీరీ, అద్యాపకుల పాల్గొన్నారు.

అందరూ రాజ్యాంగాన్ని గౌరవించాలి : కలెక్టర్


ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

భారతదేశంలో అనేక వైవిద్యాలు గల భాష లు, మతాలు, సంస్కృ తులు ఉన్నప్పటికీ అందరి ప్రాధాన్యతలను సంరక్షిస్తూ అందరు కలిసి, మెలిసి జీవించటాన్ని దృష్టిలో పెట్టుకొని 75 సంవత్సరాల క్రితం నవంబర్ 26 తేదిన రాజ్యాంగాన్ని ఆమోది ంచుకోవడం గొప్ప ఘట్టమని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరిం చుకొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ నాగలక్ష్మి, జేసీ ఏ.భార్గవ్‌తేజ, తెనాలి సబ్‌కలెక్టర్ సంజన సింహా పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ ఖాజావలి కార్యక్రమంలో పాల్గొన్న అందరి చేత భారత రాజ్యాంగం ప్రవేశికను చదివించారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీ కుమారి, ఆర్‌డిఒ కె.శ్రీనివాస రావు అధికారులు పాల్గొన్నారు.



వైసిపి కార్యాలయంలో :

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక వైసిపి జిల్లా కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు నివాళులు అర్పించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, వైసిపి నాయకులు డైమండ్‌బాబు, నిమ్మకాయల రాజ్ నారాయణ, రాతంశెట్టి రాము, మెట్టు వెంకటప్ప రెడ్డి, షేక్ మస్తాన్ వలి, మండేపూడి పురుషోత్తం, నూనె ఉమామహేశ్వర్ రెడ్డి, బంధా రవీంద్ర, బత్తుల దేవానంద్,కార్పొరేటర్లు వెంకట కష్ణమాచారి (ఆచారి), షేక్ రోషన్, మొహమ్మద్ అబిద్ భాష, అచ్చల వెంకట రెడ్డి, పునూరీ నాగేశ్వరరావు, ధూపాటి వంశీ ఎరువ సాంబిరెడ్డి, రాష్ట్ర మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు గనిక ఝాన్సీ,పిల్లి మేరీ, కొత్త చిన్నపరెడ్డి,మాజీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొలుకులూరి కోటేశ్వరరావు, రాష్ట్ర వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.